ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 05, డిసెంబర్ 2025 | 16 పేజీలు



## బ్యాట్‌తో హ్యాట్రిక్ దిశగా
# చందునాయక్

మూడవ సారి సర్పంచ్‌గా బరిలోకి ..

తండ్రి ఆశయాలతోనే జనంలోకి ...

గతంలో చేసిన అభివృద్ధి పనులే వజ్రయుధం

లక్ష్మీపురంకు తరలివెళ్ళిన నర్సరీను వెనక్కి తీసుకొచ్చేందుకు ప్రయత్నం

నర్సరీ నిర్వహణ స్వయం సహాయక బృందాలకు అప్పగించేందుకు కృషి

వినూత్న నిర్ణయాలతో ఈ సారి సమరం

ఆకట్టుకునే అష్టసూత్ర పథకం

8వ పేజీలో...

# అన్నం గిన్నెలో .. కాలకూట విషం



## అంకమ్మ చెర్వు జలాలు కలుషితం

చేపల చెర్వుల వ్యర్థాలతో అతలాకుతలం

కలెక్టర్ గారూ ఈ ఘోరకలిని ఆపండి

ఏళ్ళతరబడి ఇరిగేషన్ నిద్ర నటిస్తున్నది

ఆందోళనకర స్థితిలో ఆహార పంటలు

పట్టించుకునే దిక్కులేదిక్కడ

ప్రభాతవార్త కథనంతో కదలిన

అశ్వారావుపేట, ప్రభాతవార్త : చేపల చెర్వుల నిర్వహణా నేపథ్యం., ఆందోళనకర స్థాయికి చేరినట్లు తెలుస్తున్నది. వేలాది కుటుంబాలకు అన్నం పెట్టే "అంకమ్మ చెర్వు" పరిసరాల్లోని కొన్ని "ఫిష్‌పాండ్ల" వారు, దాన్లో వాడేసిన వ్యర్థాలను తెచ్చి ఈ ప్రధాన సాగునీటిలో కలిపేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి వీరికి ఇంతకుమించి మరోదారికూడా లేకపోవడంతో.,వాటర్‌బాడీనిండా విషం నింపేయక తప్పని దుస్థితి కనిపిస్తున్నది. ఏళ్ల తరబడి ఈ తంతు సాగుతున్నా.,ఇరిగేషన్,రెవెన్యూ లేదా సంబంధిత ఫిషరీస్ వారెవరూ కనీసం కన్నెత్తి చూడకపోవడం, అక్రమాలకు కాపు కాసినట్లయింది. ఈ పరిస్థితుల్లో ప్రభాతవార్త దీనిపై గురువారం నాడు ప్రత్యేక కథనాన్ని వెల్లడించడంతో ఇప్పుడు తీరిగ్గా అధికారులు మత్తువదిలి కళ్ళునులుముకున్నారు. హుటాహుటిన రెవెన్యూ వారు సంబంధిత యజమానులకు నోటీస్‌లు జారీచేసినట్లు తెలిసింది. దీన్నిబట్టి చూస్తే ఈ చేపల చెర్వుల నిర్వహణ, వ్యర్థాల విడుదల వంటి ప్రమాదకర పోకడలు నిజమేనని పరోక్షంగా అధికారులు అంగీకరించినట్లయింది. కొందరు వ్యక్తిగత వ్యాపారాల కోసం ఏకంగా వేల ఎకరాలకు సాగునీరందించే చెరువుని కలుషితం చేయడానికి వీళ్ళకి అధికారం ఎవరిచ్చారు. ఏళ్ళ తరబడి సాగుతూ పైకి కనిపించని అనర్థం మానవాళిని సైలెంట్‌గా కమ్మేస్తున్నా పట్టించుకోని అధికారుల్ని ఏమనాలి.

2వ పేజీలో...



# ఆపరేషన్ కగార్.. ఉధృతం చేస్తాం

మావోయిస్టులు లొంగిపోతే మంచిది

ఎన్ కౌంటర్‌లో 19మంది మృతి

వివరాలు వెల్లడించిన బస్తర్ ఐజి సుందర్ రాజ్

2వ పేజీలో...

చర్ల,డిసెంబర్4(ప్రభాతవార్త) చత్తీస్‌గఢ్ చేపట్టిన ఆపరేషన్ కగార్ ను మరింత ఉధృతం చేస్తామని మావోయిస్టులు ఇప్పటికైనా లొంగిపొయి తమ ప్రాణాలను కాపాడుకోవాలని బస్తర్ ఐజి సుందర్ రాజ్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ లు సూచించారు.పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలోని భైరమ్ ఘడ్ జాంగ్లా నైమెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచిల్వార్ పొటెనార్ మరఖేడ్ అటవీప్రాంతంలో భుదవారం భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన







కొత్తగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఖచ్చితంగా అమలు చేయాలని సాధారణ పరిశీలకులు వి.సర్వేశ్వర రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏ ఓ లు, ఏ ఈ ఓ లు,పోలీస్ శాఖ అధికారులు, ఎన్నికల సంబంధిత విభాగాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు పి. లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , జెడ్పీసీఈఓ నాగలక్ష్మి పాల్గొన్నారు.

2వ పేజీలో...

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

## సాధారణ పరిశీలకులు సర్వేశ్వరరెడ్డి

ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు సర్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు కఠిన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రవర్తనా

# అన్నం గిన్నెలో కాలకూట విషం

### సాగునీరంతా కాలకూట విషమే

అసలీ చేపల చెర్వుల నిర్వహణకు ప్రాథమిక అనుమతులున్నాయా లేదా అనేవిషయాన్ని కాస్త పక్కన పెడితే.,వీటినుంచి విడుదల చేసే వ్యర్థాలను నేరుగా "అంకమ్మచెర్వు" లో కలిపిస్తున్నారనే వార్త విస్మయాన్ని కలిగిస్తున్నది. ఇప్పటిదాకా ఈ వ్యవహారం గుట్టుగా సాగడంతో బాహ్య ప్రపంచానికి విషయం తెలియలేదు. కాగా ప్రభాతవార్త తొలి కథనంతో భయంకర నిజాలు బయటికొస్తున్నాయి. చేపల చెర్వుల్లోని నీటిని బయటకు విడుదల చేయడం ద్వారా ఎదురయ్యే ప్రమాదకర స్థితి ఏవిధంగా ఉంటుందో తెలిస్తే ఆందోళన కలుగక మానదు. చెర్వుల్లో పెరిగే చేపలు లేదా రొయ్యలకు వేసే ఆహారం, ఆ ఆహారం చేపలు తినగా మిగిలింది, అలానే వాటి విసర్జన, వంటి స్థితి ఆ నీటిని పలువిధాల విషపూరితం చేస్తుంది. అధిక సాంద్రతగల లోహ మూలకాలు నీటిలో పోగవుతాయి. తద్వారా జరిగే ఓ రసాయనిక చర్య అత్యంత ప్రమాదకరం. ముఖ్యంగా వాటి మలవిసర్జన, మిగిలిపోయిన ఆహారం ద్వారా నీళ్లల్లో అమ్మోనియం నైట్రేట్, ఫాస్పారస్ కాన్సన్ట్రేషన్, దీంతోపాటు సేంద్రీయ ఘన పదార్థాలు, ఇతర అవక్షేపాలు పేరుకుపోయి నీటిని మరింత కలుషితం చేస్తాయి. నీటిపై తేలియాడే కణాలతో మసకబారుతుంది. ఈ చర్యతో నీటి ఉపరితలంపై ఏర్పడే నామ ఆక్సిజెన్ స్థాయిని క్షీణింపచేసి ఆ వనరు ఎందుకూ పనికిరాకుండా చేస్తుంది. ఈకోలి, సాల్మొనెల్లా, వంటి బాక్టీరియా కారణంగా కాపర్, జింక్, మూలకాలు నీటిని పాడుచేస్తాయి. మరి ఇంత నష్టాన్ని తెచ్చిపెట్టే చేపల చెర్వుల్లోని వ్యర్థ నీటిని డ్రెయిన్ ద్వారా ప్రధాన సాగునీటి వనరులోకి ప్రవేశపెడితే.,దీనిపై ఆధారపడి పండే పంటలూ విషపూరితమవుతాయని నిపుణులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతుంటే మరి నీటిపారుదల శాఖ వారు ఏం చేస్తున్నట్లు, నిద్రపోతున్నారా. కనీసం అడ్డుకోవాలనే స్పృహలేకపోవడం నిజంగా ఆందోళనకరం. రేవటినుంచీ ఈ అనర్థంమీద అనేక శాస్త్రీయ అధ్యయనాలను అందించడం జరుగుతుంది.

**చర్యలు తప్పవు : తహశీల్దార్**

దీనిపై తహశీల్దార్ రామకృష్ణ వద్ద ప్రస్తావించగా., తాను దీనిపై సంబంధిత ఆర్ఐని విచారించమని ఆదేశించానని, ఆ నివేదిక అందగానే చర్యలు తీసుకుంటామన్నారు. కాగా ఇరిగేషన్ డిఈఈ కృష్ణ కి ఫోన్లో చేయగా ఆయన స్పందించలేదు.

# హిడ్మా, శంకర్‌లవి బూటకపు ఎన్ కౌంటర్లే

చర్ల, డిసెంబర్ 4, (ప్రభాతవార్త)

ఆపరేషన్ కగార్ లో భాగంగా ఇటీవల మారేడుమిల్లి అటవి ప్రాంత పరిధిలో జరిగిన ఎన్ కౌంటర్లపై దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు మీడియా ప్రతినిధి వికల్ప్ పేరిట సంచలన లేఖను విడుదల చేసారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ కమాండర్ మడివి హిడ్మా తోపాటు మరో ఐదుగురు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు టెక్ శంకర్ లవి ముమ్మాటికీ హత్యలేనని లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు ఎన్ కౌంటర్లలో 13మందిని ఎన్ కౌంటర్ చేసారని అన్నారు. వీరిని ఆంధ్ర పోలీసులు నిరాయుధులు గా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి హతమార్చారని పేర్కొన్నారు. హిడ్మా నవంబర్ 15న చికిత్స కోసం విజయ వాడకు వచ్చిన సమయంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేసి, మూడు రోజులు చిత్రహింసలు పెట్టారని, అనంతరం మూడురోజుల తర్వాత (18)న అందరినీ గుట్టుగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి హతమార్చారని ఆరోపించారు. అదేవిధంగా 19న రంపచోడవరం మండలంలో కామ్రేడ్ శంకర్ సహ మరో ఆరుగురిని హతమార్చారని పేర్కొన్నారు. ఇలా మొత్తం 13మంది మావోయిస్టులు హతమయ్యారని, 50 మందిని అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఈ రెండు భూటకపు ఎన్ కౌంటర్లకు విజయవాడకు చెందిన కలప వ్యాపారి దళం నుండి పారిపోయిన కోసాల్ సభ్యుడు ఇచ్చిన సమాచారంతోనే ఇలా జరిగిందని తెలిపారు. ఈ రెండు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేపట్టాలని కోరారు. హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ బీజేపీ ప్రభుత్వాలు ఖగార్ఖి యుద్ధం సాగి స్తున్నాయని దీని వలన బస్తర్లో ఎందరో ఆదివాసులపై చనిపోతున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరుగుతున్న ఎన్ కౌంటర్లలో ఎందరో ఆదివాసీలను హతమర్చి మావోయిస్టులుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. పలు దఫాలుగా జరిగిన హత్యలపై వెంటనే న్యాయ విచారణ జరిపించా లని, దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని, దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అరెస్ట్ అయిన 50 మంది మావోయిస్టులకు న్యాయ సాయం అందించాలని, వారి విడుదలకు కృషి చేయాలని ప్రజాపక్ష న్యాయ వాదులు, హక్కుల కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అబద్దపు ప్రచారా లకు లొంగకుండా విప్లవోద్యమంలో దృఢంగా నిలబడాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ లేఖలో పేర్కొన్నారు. దేవజీ మల్లా రాజిరెడ్డి పోలీసుల అదుపులోలేరని మాజీ ఎంఎల్ ఏ మనీష్ కుంజం దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నాడని బస్తర్ టాకీస్ ఇచ్చిన ఇంటర్వ్యూ పూర్తి అబద్దమని అన్నారు. దేవ్ జీ పోలీసులకు సమాచారం ఇవ్వడం వలనే హిడ్మా చనిపోయాడని అనడం ఇది పూర్తి అవస్తమని వివరణ ఇచ్చారు.

మావోయిస్టు పార్టీ అగ్రనేతలు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి పోలీసుల అదుపులో లేరని, అందుకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదనే విషయం అందరికీ తెలిసిందే నన్నారు. హిడ్మా కదలికలపై ఇదివరకే సరెండర్ అయిన పార్టీ సభ్యుడు కుసాల్ పోలీసులకు సమాచారం ఇచ్చాడని తెలిపారు.

విజయవాడకు చెందిన కలప వ్యాపారి ఫర్నిచర్ వ్యాపారి బిల్డర్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఐటీడీపీ కంట్రాక్టర్లు ఇందులో కీలక పాత్ర పోషించారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఇంటెలిజెన్స్ ఏజెన్సీల జాయింట్ ఆపరేషన్ అని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూత్రధారి అని ఆరోపించారు. కామ్రేడ్ హిడ్మా హత్యకు మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్ జీ కారణమని సోని సోడీలు చేసిన ఆరోపణలను నిజం కాదన్నారు. దేవ్ జీ పోలీసులతో ఒప్పందం చేసుకుని మావోయిస్టుల సభ్యుల సంబంధించిన సమాచారాన్ని ఇచ్చాడనేది పూర్తిగా అబద్ధమన్నారు. ఇటువంటి తప్పుడు ఆరోపనలు ఆపాలని మనీస్ కుంజం సోని సోడిలను హెచ్చరించారు.

# శీతాకాలంలో డ్రైవర్‌లు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో పొగమంచు కారణంగా రోడ్లపై దృష్టి మందగించడం, వాహనాలు, పాదచారులు, సిగ్నల్స్ స్పష్టంగా కనిపించకపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో చిన్న నిరక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున డ్రైవర్లు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎస్పీ వెల్లడించిన ముఖ్య సూచనల మేరకు పొగమంచు కారణంగా ప్రయాణం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున కొంచెం ముందుగానే బయలుదేరాలని,



అతివేగం, ఓవర్‌టేకింగ్ పూర్తిగా నివారించాలని, హైబీమ్ వలన పొగమంచు కాంతిని చెదరగొట్టి దృష్టి తగ్గించే ప్రమాదం ఉన్నందున లోబీమ్ లైట్లు ఫాగ్ లైట్లు ఉపయోగించాలన్నారు. ముందు వెళ్తున్న వాహనం స్పష్టంగా కనిపించకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని సురక్షిత దూరం పాటించాలని, రోడ్డుపై స్పష్టత లేని పరిస్థితుల్లో లేన్ క్రమశిక్షణను తప్పకుండా పాటించాలన్నారు. అవసరమైతే కొద్దిగా కిటికీ అద్దాలు దించి దృష్టి మెరుగుపర్చుకోవాలని, పొగమంచు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొంతసేపు వాహనాన్ని ఆపి, పరిస్థితి సరిగా ఉన్న తర్వాత మాత్రమే ప్రయాణం కొనసాగించాలని సూచించారు. వాహనం ముందు-వెనుక అద్దాలు, వైపర్లు, డీఫ్రాస్టర్లు శుభ్రంగా మరియు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని, మలుపులు, మారే దిశలలో ముందుగానే ఇండికేటర్లు ఇవ్వాలని, రోడ్లు తడిగా, స్లిప్పరీగా ఉండే అవకాశం ఉన్నందున సడన్ బ్రేకింగ్‌ను నివారించి, నెమ్మదిగా బ్రేక్ వేయాలన్నారు. చలికాలంలో రోడ్డు భద్రత ప్రతి డ్రైవర్ బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు.

## ఆపరేషన్ కగార్ ఉధృతం చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎదురుకాల్పుల్లో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని అన్నారు. ఈ ఎన్ కౌంటర్ లో 18 మంది మావోయిస్టులు చనిపోయారని ఇందులో పిఎల్ జిఏ బెటాలియన్ 2 కమాండర్ మెడియం వమ్మతిచెందారని కమిటి సభ్యుడు సోను ఓయమ్ రేను ఓయమ్ తోపాటు 9మంది మహిళలు ఉన్నారని అన్నారు. పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వీటిలో ఏకే 47 ఏడు ఎస్ఎల్ ఆర్ 5 ఇన్సాస్ రైఫిళ్లు 303 రైఫిల్స్ 12బోర్ సింగిల్ షాట్ రైఫిల్స్ మావోయిస్టు సామాగ్రి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతంలో ఇప్పుడు మావోయిస్టు కార్యకలాపాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని గత ఏడాది కాలంలో డివిజన్ లో469 మంది సీనియర్ క్యాడర్ మృతిచెందారని ఆపరేషన్ మరింత ఉధృతం చేస్తామని అన్నారు. మావోయిస్టుల కాల్పుల్లో మృతిచెందిన జవాన్లకు ఘన నివాళి అర్పించినట్లు వెల్లడించారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నియమావళి అమలులో ఉన్న పరిస్థితులను అధికారులు ఎలా పర్యవేక్షిస్తున్నారో వివరాలు తెలుసుకున్నారు. ఎఫ్ఎస్‌టిఎస్, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, వి వి టి బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని, ఎన్నికలతో సంబంధం ఉన్న చట్టవిరుద్ధ చర్యలను తక్షణమే అరికట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మద్యం, నగదు, బహుమతుల పంపిణీ వంటి ప్రలోభాలను అడ్డుకోవాలని స్పష్టం చేశారు. ఏ రకమైన అక్రమాలు చోటుచేసుకుంటే కఠినంగా వ్యవహరించాల్సిందిగా అన్ని విభాగాల అధికారులకు సూచించారు. ఏకగ్రీవం అయిన స్థానాలలో ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు సంబరాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అభ్యర్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను వీడియో రికార్డింగ్ చేయాలని అధికారులకు సూచించిన పరిశీలకులు, బృందాలు గ్రామాలు, చెక్‌పోస్టులు, సున్నిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించి నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికలు స్వచ్ఛంగా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా జరిగేలా ఏ చిన్న లోపానికీ తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో హాజరైన అధికారులను తాము విధుల్లో నిరక్ష్యం చూపకూడదని , ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ఎన్నికల నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని సాధారణ పరిశీలకులు సర్వేశ్వర రెడ్డి సూచించారు.

## గుర్తింపు దక్కాలంటే స్వసంఘీయులు ఐక్యంగా ఉండాలి

**- ముత్తినేని వీరయ్య (రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్)**

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :



హన్మకొండ జిల్లా, కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్స్‌లో పెప్సీ వ్యవస్థాపకుడు అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, గ్రేటర్ వరంగల్ పెరిక సంఘం ముఖ్య నాయకులతో కల్సి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన తేనీటి విందు నీ వారు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వంలో ఉన్న ఏకైక ప్రతినిధి, కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను పూలబొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ కుల ఐక్యత కోసం అందరు పాటుపడాలని, అప్పుడే ప్రభుత్వం లో గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు చింతం లక్ష్మి నారాయణ, ఆక రాధాకృష్ణ, సాయిని నరేందర్, ముడిదే వెంకటేశ్వర్లు, సందసాని నరేష్, అచ్చ పరమేశ్వర్, బోళ్ల వీరప్రతాప్, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, అప్పని సతీష్, బేడిదే అనిల్, బోలుగొడ్డు శ్రీనివాస్, దొంగరి శ్రీనివాస్, సంగని నాగార్జున, శ్రీరాం వీరయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రెండవ రోజు సర్పంచ్ స్థానాలకు24 నామినేషన్లు దాఖలు

## .వార్డు సభ్యుల స్థానాలకు74 నామినేషన్లు దాఖలు.

**ఏన్కూరు,డిసెంబర్ 04, ప్రభాత వార్త :**

మండలంలో 21 గ్రామపంచాయతీలలో..178 వార్డులకు మూడవ విడత స్థా నిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ బుధవారం నుండి ప్రారం భమైంది. తిమ్మారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం..బురదరాఘవపు రం గ్రామపంచాయతీ కార్యాలయం..రాజలింగాల గ్రామపంచాయతీ కార్యాల యం..తూతక్కలింగన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం..రేపల్లెవాడ గ్రా మపంచాయతీ కార్యాలయం..గార్ల ఒడ్డు గ్రామపంచాయతీ కార్యాలయం..ఏ న్కూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంల లో ఏడు నామినేషన్ల కేంద్రాల ను అధికారులు కేంద్రాలను ఏర్పాటు చేశారు.తొలిరోజే పోటీ ఉత్సాహాన్ని ప్ర తిబింబిస్తూ తిమ్మరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఒకరు..హి మాంనగర్ గ్రామపంచాయతీ అభ్యర్థిగా ఒకరు..భద్రతండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఒకరు సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.తొలి రోజు మూడు నామినేషన్లు మాత్రమే వచ్చాయి.అలాగే గ్రామ పంచాయతీల వార్డులకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.మండలము లో నామినేషన్ల స్వీకరణ రెండవ రోజు గురువారం సర్పంచ్ స్థానాలకు 24 మంది అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేసినట్లు మండల ప్రజా పరిష త్ అభివృద్ధి (ఎంపీడీవో ) భాగ్యశ్రీ తెలిపారు. 21 గ్రామపంచాయతీలు ఉండ గా..అందులో వివిధ గ్రామపంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు 24 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.తిమ్మారావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఇద్దరు..బురద రాఘవపురం సర్పంచ్ స్థానానికి..ముగ్గురు కోదండరాంపురం సర్పంచ్ స్థానానికి..ఒకరు..రాజలింగాల సర్పంచ్ స్థానా నికి..ఒకరు..పెద్దని కృష్ణయ్య బంజారా సర్పంచ్ స్థానానికి..ఇద్దరు..సూర్యతం డా సర్పంచ్ స్థానానికి..ముగ్గురు..తూతక్క లింగన్నపేట సర్పంచ్ స్థానానికి.. ఇద్దరు..కేసుపల్లి సర్పంచ్ స్థానానికి..ఒకరు..భగవాన్ నాయక్ తండా సర్పం చ్ స్థానానికి..ఒకరు..బద్రు తండా సర్పంచ్ స్థానానికి..ఒకరు..గంగుల నాచా రం సర్పంచ్ స్థానానికి..ఒకరు..గార్లఒడ్డు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాని కి..ఇద్దరు..జన్నారం ఎస్.టీ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి..ఒకరు..హి మాంనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి..ముగ్గురు సర్పంచ్ స్థానాల కు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు భాగ్యశ్రీ తెలిపారు.అలాగే గ్రా మ పంచాయతీల వార్డులకు గాను 74 మంది అభ్యర్థులుగా నామినేషన్లు దా ఖలు చేసినట్లు ఎంపీడీవో భాగ్యశ్రీ తెలిపారు.నామినేషన్ల కేంద్రాలను అధికా రులు సందర్శించి ఏర్పాట్ల సమీక్షిస్తున్నారు.ప్రక్రియకు ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రశాంతంగా కొనసాగుతుందని..అభ్యర్థులు సరళంగా నామినే షన్ దాఖలు చేసుకుంటున్నారని ఎంపీడీవో భాగ్యశ్రీ తెలిపారు.నామినేషన్లు సం దర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నారబో యిన సంధ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.నామినేష న్ కేంద్రాలను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో భాగ్యశ్రీ, ఎంపీఓ జీవీఎస్ నారాయణ పరిశీలించారు.


# మండలంలో రెండవ రోజు సర్పంచ్ స్థానాలకు24 నామినేషన్లు దాఖలు.

## వార్డు సభ్యుల స్థానాలకు74 నామినేషన్లు దాఖలు.

**ఏన్కూరు,డిసెంబర్ 04, ప్రభాత వార్త :**

మండలంలో 21 గ్రామపంచాయతీలలో..178 వార్డులకు మూడవ విడత స్థా నిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ బుధవారం నుండి ప్రారం భమైంది. తిమ్మారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం..బురదరాఘవపు రం గ్రామపంచాయతీ కార్యాలయం..రాజలింగాల గ్రామపంచాయతీ కార్యాల యం..తూతక్కలింగన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం..రేపల్లెవాడ గ్రా మపంచాయతీ కార్యాలయం..గార్ల ఒడ్డు గ్రామపంచాయతీ కార్యాలయం..ఏ న్కూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంల లో ఏడు నామినేషన్ల కేంద్రాల ను అధికారులు కేంద్రాలను ఏర్పాటు చేశారు.తొలిరోజే పోటీ ఉత్సాహాన్ని ప్ర తిబింబిస్తూ తిమ్మరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఒకరు..హి మాంనగర్ గ్రామపంచాయతీ అభ్యర్థిగా ఒకరు..భద్రతండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఒకరు సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.తొలి రోజు మూడు నామినేషన్లు మాత్రమే వచ్చాయి.అలాగే గ్రామ పంచాయతీల వార్డులకు





ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.మండలము లో నామినేషన్ల స్వీకరణ రెండవ రోజు గురువారం సర్పంచ్ స్థానాలకు 24 మంది అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేసినట్లు మండల ప్రజా పరిష త్ అభివృద్ధి (ఎంపీడీవో ) భాగ్యశ్రీ తెలిపారు. 21 గ్రామపంచాయతీలు ఉండ గా..అందులో వివిధ గ్రామపంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు 24 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.తిమ్మారావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఇద్దరు..బురద రాఘవపురం సర్పంచ్ స్థానానికి..ముగ్గురు కోదండరాంపురం సర్పంచ్ స్థానానికి..ఒకరు..రాజలింగాల సర్పంచ్ స్థానా నికి..ఒకరు..పెద్దని కృష్ణయ్య బంజారా సర్పంచ్ స్థానానికి..ఇద్దరు..సూర్యతం డా సర్పంచ్ స్థానానికి..ముగ్గురు..తూతక్క లింగన్నపేట సర్పంచ్ స్థానానికి.. ఇద్దరు..కేసుపల్లి సర్పంచ్ స్థానానికి..ఒకరు..భగవాన్ నాయక్ తండా సర్పం చ్ స్థానానికి..ఒకరు..బద్రు తండా సర్పంచ్ స్థానానికి..ఒకరు..గంగుల నాచా రం సర్పంచ్ స్థానానికి..ఒకరు..గార్లఒడ్డు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాని కి..ఇద్దరు..జన్నారం ఎస్.టీ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి..ఒకరు..హి మాంనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి..ముగ్గురు సర్పంచ్ స్థానాల కు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు భాగ్యశ్రీ తెలిపారు.అలాగే గ్రా మ పంచాయతీల వార్డులకు గాను 74 మంది అభ్యర్థులుగా నామినేషన్లు దా ఖలు చేసినట్లు ఎంపీడీవో భాగ్యశ్రీ తెలిపారు.నామినేషన్ల కేంద్రాలను అధికా రులు సందర్శించి ఏర్పాట్ల సమీక్షిస్తున్నారు.ప్రక్రియకు ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రశాంతంగా కొనసాగుతుందని..అభ్యర్థులు సరళంగా నామినే షన్ దాఖలు చేసుకుంటున్నారని ఎంపీడీవో భాగ్యశ్రీ తెలిపారు.నామినేషన్లు సం దర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నారబో యిన సంధ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.నామినేష న్ కేంద్రాలను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో భాగ్యశ్రీ, ఎంపీఓ జీవీఎస్ నారాయణ పరిశీలించారు.


# మండలంలో 40 మంది సర్పంచ్ అభ్యర్థులకు 200 వార్డులకు నామినేషన్లు దాఖలు

**తల్లాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ ఎన్నికల కు సంబంధించి రెండవ రోజైన గురువారం మండలంలో సర్పంచ్ అభ్యర్థికి 40 మంది, గ్రామ పంచాయతీ వార్డులకు 200 మంది నామినేషన్లు దాఖలు చేశారు. గ్రామాల్లో ఒక్కో పార్టీ ఒక్కో తీరుగా వ్యవహరిస్తుంది. మల్లవరం గ్రామంలో కటికి కిరణ్, తల్లాడ లో పెరిక నాగేశ్వరరావు, కొత్త వెంకటగిరి లో తోట రామ రావు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వచ్చి ప్రదర్శన నిర్వహించారు. గొల్లగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి దుండేటి శాంతకుమారి, కోదూరి వీర కృష్ణ, తల్లాడ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ సమర్పించారు. తల్లాడ పంచాయతీ



కు స్వతంత్ర అభ్యర్థిగా షేక్ మెహరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పర్యవేక్షించగా తహసీల్దార్ టి. కరుణాకర్ రెడ్డి. ఎంపిడిఓ ఏనుగు సురేష్ బాబు పాల్గొన్నారు.



**నామినేషన్ల ప్రక్రియ లో పాల్గొన్న నాయకులు....**

నామినేషన్ల ప్రక్రియ కార్యక్రమంలో పార్టీల అధ్యక్షులు కాపా సుధాకర్, రెడ్డెం మోహన రెడ్డి, అయినాల రామలింగేశ్వర రావు, తాత భాస్కర రావు, దుంటేటి వీరారెడ్డి, దగ్గుల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.




# మండల వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

## 62సర్పంచులకు ll5వార్డులకు నామినేషన్లు దాఖ ల

**కారేపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సింగరేణి మండలం లో గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్ల రెండవ రోజు 62 సర్పంచ్ పదవులకు 115 వార్డులకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు అందజేశారు. మండలంలో 41 గ్రామపంచాయతీలకు సంబంధించి 13 కేంద్రాల ద్వారా ఆయా పంచాయతీల పరిధిలోని 41 సర్పంచులు356 వార్డు మెంబర్లకు సంబంధించి అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా హెల్ప్ డెస్కను ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఏదైనా సమాచారం కావాలంటే తెలియని విషయాలు ఏమైనా ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా సంబంధిత పంచాయతీ కార్యదర్శుల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏర్పాటు చేశారు.

# సమస్యాత్మక గ్రామాలలో వైరా పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

**వైరా రూరల్ డిసెంబర్ 4 (ప్రభాతవార్త)**

వైరా మండలంలో ఈనెల 11 వ తారీకు రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో వైరా పోలీసులు తమ సిబ్బంది తో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. గతములో ఎన్నికలలో ఘర్షణలు జరిగిన గ్రామాలలో వైరా ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో సెక్టార్ అధికారి ఎస్సై పవన్ ఏ ఎస్ ఐ యేసు మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం గొల్లపూడిగ్రామములో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు.

# శ్రీకాంత్ చారి విగ్రహానికి వెంకట్ గౌడ్ నివాళి



**కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమర వీరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎల్బీనగర్ లోని శ్రీకాంత్ చారి విగ్రహం కు కామేపల్లి వాసి,తెలం గాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బండి వెంకట్ గౌడ్,ముచ్చర్ల గ్రామం కు చెందిన జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు,తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోలూరి రాము పూలమాలవేసి నివాళులర్పిం చారు.రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ నుండి వందల మంది ఉద్యమకారులు శ్రీకాంత్ చారి కి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం,టి యు జెఏసి రాష్ట్ర చైర్మన్ సుల్తాన్,యాద గిరి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫక్రుద్దీన్,రా ష్ట్ర వ్యాప్త ఉద్యమ నాయకులు పాల్గొని శ్రీకాంత్ చారి కి ఘనంగా నివాళులర్పిం చారు.వారి పోరాటపటిమను,త్యాగనిర తిని కొనియాడారు.

# 24మందిపై బైండోవర్ కేసులు

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని అక్రమంగా బెల్ట్‌షాపుల వద్ద మద్యం అమ్ముతున్న 24 మందిపై దుమ్ముగూడెం పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. బైండోవర్ కేసులు నమోదైన వారిని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ ముందు హాజరుపరిచారు.


# హైస్కూల్ విద్యార్థినికి తానా ప్రశంసలు

**అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**

ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ప్రపంచ సాహిత్యవేదిక ప్రతిష్టాత్మకంగాఆదివారం 13 గంటలపాటు అంతర్జాలంలో నిర్వహించిన అంతర్జాతీయ వేదికబాలసాహిత్యభేరిలో అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థినికంబంపాటి శృతి పాల్గొని చిరుస్వరాలు గేయసంకలనంలో బాలరచయిత్రి సిద్ధాంతపుపూజితాశ్రీ వ్రాసిన మనిషిమా రాలి గేయాన్ని ఆలపించి తానా నిర్వాహకులప్రశంసలు అందుకుంది. తానా ప్రపంచ సాహిత్యవేదిక కన్వీనర్ ప్రసాద్‌తోటకూర, తానా పాఠశాల అధ్యక్షులు భానుప్రకాష్ తదితర ఉద్దండులు శృతిగేయాలాపనను ప్రశంసించారు. బుధవారం తానా పంపిన ప్రశంసాపత్రాన్ని పాఠశాలప్రధానో పాధ్యాయురాలు హరిత అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిప్రభాకరాచార్యులు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు

# కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి మహిమూద్ ఖాన్

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 5, ప్రభాతవార్త: సారపాక సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ ని గెలిపించాలని భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహిమద్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్లుగా గెలువబోతున్నారని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



10 ఏళ్ళు ఇండ్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, అందుకే సర్పంచ్లుగా పోటీ చేసే అభ్యర్థులు ఎక్కువ శాతం ఏకగ్రీవం చేసుకుంటున్నారని వెల్లడించారు. పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు లీడర్లు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వచ్చే మూడున్నర ఏండ్లలో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మండలంలో 18 పంచాయతీలుగాను ఐదు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని మిగతా 13 కూడా గెలిచి మొత్తం 18 పంచాయతీలను ఎమ్మెల్యే పాయం కి గిఫ్టుగా అందించాలని అన్నారు.

# ఉప సర్పంచ్ ల ఎన్నిక

దుమ్ముగూడెం. ప్రభాతవార్త. దుమ్ముగూడెం మండల పరిధిలోని దుమ్ముగూడెం గంగోలు గ్రామపంచాయతీలకు సంబంధించిన ఉపసర్పంచ్ ఎన్నిక గురువారం జరిగింది దుమ్ముగూడెం గంగోలు గ్రామపంచాయతీలలో సర్పంచులు ఏకగ్రీవమైన సంగతి పాఠకులకు తెలిసిందే ఇది అలా ఉండగా వార్డు లకు





కూడా ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో వార్డులు కూడా ఏకగ్రీవంగా అయ్యాయి ఈ క్రమంలో ఉపసర్పంచ్ ల ఎన్నికగాను అధికారులు కోరం నిర్వహించగా ఆ గ్రామపంచాయతీలలో ఉపసర్పంచ్ లను వార్డు సభ్యులు ఎన్నుకున్నారు దుమ్ముగూడెం గ్రామపంచాయతీకి బైరెడ్డి సతీష్ గంగోలు గ్రామపంచాయతీలో బిలపాటి రాజులను ఉపసర్పంచ్ లు గా వార్డు సభ్యులు ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఉపసర్పంచులుగా ఎన్నికైన అభ్యర్థులకు ఎన్నికైన నియామక పత్రాలను పోలింగ్ అధికారులు అందించారు

# తానా సమ్మేళనంలో ప్రతిభ చూపిన చిన్నారికి పీవో అభినందన

భద్రాచలం,ప్రభాతవార్త : ఉత్తర అమెరికా తెలుగు సంఘం నిర్వహించిన అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనంలో పేన్ పండుం కథతో ప్రతిభ చాటిన ఆదివాసీ చిన్నారిని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అభినందించారు. గురువారం తన ఛాంబర్లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ప్రతిష్టాత్మకంగా నవంబర్ 30, 2025 ఆదివారం అంతర్జాలంలో ఏకధాటిగా13 గంటల పాటు బాలసాహిత్య భేరి పేరుతో జరిగిన అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనంలో



తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలంలోని యజ్ఞజా మోడల్ స్కూల్ విద్యార్థిని మడివి గురుత్వ సమందా సింగ్ కథా విభాగంలో చిన్నారి చెప్పిన పేన్ పండుం ఆదివి రహస్యం కథ ఆకట్టుకుని, నిర్వాహకుల, వీక్షకుల ప్రసంశలు అందుకుందని అన్నారు. అంతర్జాతీయ వేదికలో ఆదివాసీ ప్రతినిధిగా, ఆదివాసీ వేషధారణలో పాల్గొని, ఆదివాసీ చారిత్రక సాంప్రదాయ పేన్ పండగ ఔనత్యాన్ని అద్భుతంగా కథా రూపంలో ప్రదర్శించిన చిన్నారికి తానా వారు ఇచ్చిన ప్రశంసా పత్రం అందజేసిన అనంతరం ప్రత్యేకంగా చిన్నారితో కథ చెప్పించుకొని ప్రశంశించారు.ఈ సందర్భంగా ఆదివాసీ రచయితల సంఘం వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి లక్ష్మీ నారాయణ రచించిన ఆది యోధులు అజరామరులు, అనంతయానం (ఆదివాసుల బతుకు పయనం), మరియు ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెనక ప్రభాకర్ రచించిన తూత కొమ్ము పుస్తకాలను పీవోకు అందజేశారు. ఈ సందర్భంగా రచయితలను వారి రచనా అంశాలను, ప్రాధాన్యతలను, మెలకువలను అడిగి తెలుసుకుని వారిని పిఓ అభినందించారు.ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు మడివి నెహ్రూ దంపతులు, ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మడివి రవీంద్రనాథ్ ఠాగూర్, జీసీసీ ఏటూరు నాగారం డీఎం కుంజా వాణీ, మేనత్త కలితి శ్రీదేవి, పాఠశాల యాజమాన్యం ఉషారాణి, భవాని, తాతయ్య అమ్ములు వీసాల సంజీవరావు, రాజమ్ములుసం సాంబయ్య (వన ప్రేమి) రేగ పాపారావు, గట్టి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త : రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) విద్యాచందన అన్నారు. గురువారం దుమ్ముగూడెం మండలంలో ఆమె పర్యటించి మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల అధికారుల ఏర్పాట్లు, నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంపీవో వీరారెడ్డి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్పమాలదారులకు భద్రాచలం ఆర్టీసీ శుభవార్త !

**-అతి తక్కువ రుసుములో శబరిమలకు రాను,పోను ప్రయాణం**

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త : అయ్యప్పస్వామి మాలదారులకు భద్రాచలం ఆర్టీసీ డిపో గురువారం శుభవార్త తెలిపింది. శబరిమల వెళ్ళే భక్తులకు టీజీఎస్ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసింది. ఇందుకు గాను ప్రత్యేకథలను ఆర్టీసీ డీఎం పి.జంగయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తక్కువ చార్జీతో కొత్తవి, విశాలమైన సీట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిదంగా అనుభవం కలిగిన డ్రైవర్లు, సీటింగ్ కెపాసిటీకి మించి అదనంగా ఐదుగురికి ఉచిత ప్రయాణం (ఇద్దరు వంట మనుషులు, ఇద్దరు మణికంఠలు, 1 అటెండెంట్) ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఇందు కొరకు రాజధాని ఏసీ బస్సుకు 36 మంది ప్రయాణికులకు గాను కిలోమీటర్ చొప్పున ఒక్కొక్కరికి రూ.77లు, సూపర్‌లగ్జరీ బస్సుకు 36 మంది ప్రయాణికులకు గాను కిలోమీటర్ చొప్పున ఒక్కొక్కరికి రూ.59లు, డీలక్స్ బస్సుకు 40 మంది ప్రయాణికులకు గాను కిలోమీటర్‌కు రూ.57, ఎక్స్‌ప్రెస్ బస్సు 55 మంది ప్రయాణికులకు గాను కిలోమీటర్‌కు రూ.68ల చొప్పున నిర్ణయించినట్లు తెలిపారు. కావున ఈ సదవకాశాన్ని అయ్యప్పస్వాములు వినియోగించుకోవాలని ఆర్టీసీ డీఎం తెలియజేశారు.

# పర్ణశాలలో సర్పంచ్ అభ్యర్థిగా తెల్లం హరికృష్ణ

**-తెల్లం హరికృష్ణకు మద్దతు తెలిపిన తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం,ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీ ఎన్నికలలో



పోటీగా నిలబడిన తెల్లం హరికృష్ణకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని,కాంగ్రెస్ పార్టీ మద్దతుతోనే ఆయన సర్పంచ్‌గా పోటీలో నిలబడి పూర్తిగా పార్టీ ఆయనకే మద్దతు ఇస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మద్దతు పత్రాన్ని సర్పంచ్ అభ్యర్థి తెల్లం హరికృష్ణకు ఆయన అందించారు.

# నామినేషన్ కేంద్రానికి భారీగా తరలిన ప్రజలు

కల్లూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త : కల్లూరు మండల పరిధిలోని పోచవరం లోని నామినేషన్ కేంద్రానికి మర్లపాడు మరియు పోచవరం నుంచి అధికంగా తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు అభిమానులు తరలివచ్చారు. పోచవరంలోని మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్ భార్య ధనమ్మ సర్పంచ్ బి ఆర్ఎస్ అభ్యర్థిగా ,కాంగ్రెస్ అభ్యర్థిగా బండి వీరబాబు అనుచరులతో నినాదాలతో జై జై అంటూ నామినేషన్ కేంద్రానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు హాజరయ్యారు .దీంతో నామినేషన్ కేంద్రం వద్ద దీంతో నామినేషన్ కేంద్రం వద్ద సందడి నెలకొంది.



# సిపిఐ(ఎం) బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**-సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

దుమ్ముగూడెం,ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య కోరారు. గురువారం సర్పంచ్ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ఆయన అన్నారు. స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ అని ఆయన అన్నారు. నీతి, నిజాయితీ గల సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య,సరియం కోటేశ్వరావు, సర్పంచ్ అభ్యర్థులు సరియం రాజమ్మ, కల్లూరు దేవి, మీడియం జయ,తుర్రం నవీన్, కొమరం శాంతమ్మ, కొరసా లింగరాజు, బాడిస వెంకటేష్, కంగాల ప్రసాద్, సోడి సమ్మక్క, సోందే రమాదేవి, ఉబ్బా రాంబాబు, సోడి శ్రీను, గుడ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ఈనెల 8 నుంచి రక్షణ పక్షోత్సవాలు

### రక్షణ తనిఖీ చర్యలపై కన్వీనర్లకి అవగాహన కార్యక్రమం







**కొత్తగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** ఈ నెల 08 నుండి 20వ తేదీ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, వర్క్ షాప్ లలో నిర్వహించే 56 వ రక్షణ పక్షోత్సవాలు 2025 సంధర్భం గా కార్పొరేట్ ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో గురువారం నాడు కార్పొరేట్ అంతర్గత భధ్రతా విభాగము డిజిఎంఎస్(డైరోక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ) పర్యవేక్షణ లో నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో భద్రతా వారోత్సవాల తనిఖీ లలో పాల్గొనే కన్వీనర్లకి , అన్ని ఏరియాల ఏరియా సేఫ్టీ ఆఫీసర్లకు కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు భద్రతా తనిఖీలు చేసే విధానం, ఉత్తమ గనులను మరియు డిపార్ట్మెంట్ ల ఎంపికలకు తీసుకొనవలసిన ప్రమాణీకలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిఎం ( సేఫ్టీ) కే.సాయి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్హైదరాబాద్ రీజియన్ 1 ఉమేష్ ఎం. సావర్కర్, డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్హైదరాబాద్ రీజియన్ 2 ఎన్.నాగేశ్వర రావు హాజరై ఈ అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముందుగా జిఎం ( సేఫ్టీ) కే.సాయి బాబు సింగరేణి సంస్థలో రక్షణ పక్షోత్సవాల నిర్వహణ పై వివరించారు. అనంతరం గౌరవ అతిధులుగా డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్హైదరాబాద్ రీజియన్ 1 ఉమేష్ ఎం. సావర్కర్, డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ రీజియన్ 2 ఎన్.నాగేశ్వర రావు భద్రతా పక్షోత్సవాల ఆవశ్యకత గురించి వివరిస్తూ పని ప్రదేశాలలో తీసుకొనవలసిన భద్రతా చర్యలపైన మాత్రమే కాకుండా వ్యక్తిగత ఆరోగ్య రక్షణ కొరకు కూడా ఉధ్యోగులు తీసుకొనవలసిన జాగ్రత్తలపై కూడా అవగాహనా కల్పించాలని, ఈ భద్రతా పక్షోత్సవాలలో ప్రతీ ఒక్క ఉద్యోగికి సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) పై శిక్షణ, ఎస్ఎంపి(సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్), ఎస్ఓపి(సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) లను పని ప్రదేశాలలో పాటించేలాగా ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తద్వారా ముందస్తు చర్యలను తీసుకొని ప్రమాదాలు నివారించటమే కాకుండా ఉద్యోగులు ప్రమాదాల బారిన పడకుండా చేసి ప్రమాద రహిత సంస్థగా చేయవచ్చుని, అదేవిధముగా నూతన లేబర్ కోడ్ లపై కూడా ఉద్యోగులందరికీ వివరించాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కేజి తివారీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రక్షణ పక్షోత్సవాలు 2025 ల తనిఖీల విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం(సేఫ్టీ) కేజిఎం రీజియన్ కృష్ణ గోపాల్ తివారీ, జిఎం(సేఫ్టీ) రామగుండం రీజియన్ ఎస్.మధుసూదన్, జిఎం(సేఫ్టీ) బెల్లంపల్లి రీజియన్ కే.రఘు కుమార్, జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర్ రావు, జిఎం(ఎన్విరాన్మెంట్) బి.సైదులు, జిఎం(ఆర్ డి) సిహెచ్.వెంకట రమణ, జిఎం(క్వాలిటి) జే.వెంకట రమణ, జిఎం(ఎస్టేట్స్) టి.లక్ష్మీపతి గౌడ్, జిఎం(ఈ ఎం)వర్క్ షాప్, కే.శ్రీనివాసులు, కన్వీనర్లు , ఏరియా సేఫ్టీ అధికారులు, కార్పొరేట్ సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఊళ్ళల్లో రోజూ నేతల మంతనాలు

### .. పట్టు వదలటం లేదు, మెట్టు దిగటం లేదు ..

### ఏకాభిప్రాయం మాట నచ్చడం లేదు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 4:** గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నాటి నుంచి రోజు రోజుకు పల్లెల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు మెంబర్ల స్థానాలకు పోటీ చేసేందుకు ఆశావహులు ఆయా గ్రామాల్లో పోటీ పడుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ స్థానానికి పోటీ చేసేందుకు కొన్నిచోట్ల ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు ఉత్సాహం చూపటం ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, బిజెపి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను పోటీకి నిలిపేందుకు కసరత్తులు ముమ్మరం చేశాయి. తొలినుంచి వినోబానగర్, కాకర్ల, నల్లబండబోడు, వెంగన్నపాలెం, చింతల తండా గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అవుతాయనే చర్చ రాజకీయాల్లో హాట్ హాట్ గా మారింది. రోజుల తరబడి పలు గ్రామాల్లో ఏకాభిప్రాయం కోసం ఆయా గ్రామాల్లోని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు మంతనాలు, సమాలోచనలు చేస్తూ రాజకీయ వ్యూహాల్లో మునిగి తేలుతున్నారు. కానీ కొన్ని చోట్ల ఏకగ్రీవం అయినట్లే అని భావిస్తున్నా తెల్లారేసరికి రాజకీయం మారిపోతుంది. ఏకగ్రీవం విషయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ పదవుల విషయం ఆయా పార్టీల నాయకుల మధ్య కీలకంగా మారుతుంది. రాజకీయ ఆధిపత్యం కోసం పార్టీల బలాబలాలను అంచనా వేసుకుంటూ రాత్రింబవళ్లు చర్చల్లో మునిగి తేలుతున్నారు. కొన్నిచోట్ల ఏకగ్రీవం చేస్తే సదరు అభ్యర్థి గ్రామాభివృద్ధికి లక్షల్లో ఇచ్చేందుకు ముందుకు వస్తున్నా రాజకీయ ఎత్తుగడలతో మళ్లీ ఏకాభిప్రాయానికి విఘాతం కలిగిస్తున్నారనే చర్చ నడుస్తోంది. ఏకగ్రీవం కోసం ఎడతెరిపి లేకుండా సమావేశాలు నిర్వహిస్తున్నా గాని ఎవరికి వారే పదవి కోసం పట్టిన పట్టు వదలడం లేదు.. మరొకరు మెట్టు దిగేందుకు ససేమిరా అంటున్నారు. కొంతమందికి ఏకాభిప్రాయం అనే మాట అసలు నచ్చడం లేదు. ఇటువంటి రాజకీయ వ్యవహార శైలితో వారం రోజులుగా పల్లెల్లో నాయకుల తజ్జనభర్జనలు సాగుతున్నాయి. నామినేషన్ ప్రారంభం నాటికి మండలంలో కొన్ని పంచాయితీలు ఏకగ్రీవం అవుతాయనే చర్చ సాగింది. కానీ నామినేషన్ల స్వీకరణ రెండో రోజు ముగిసినా పల్లెల్లో చర్చలు ఇంకా జరుగుస్తున్నాయి కానీ, ఏకగ్రీవం మాత్రం కావడం లేదు. ఒకవైపు ఏకగ్రీవం పేరుతో గ్రామాల్లో ఎడతెరిపి లేకుండా చర్చలు నడుస్తూనే ఉన్నాయి. మరోవైపు సర్పంచ్ స్థానాలు, వార్డుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. రాజకీయ పార్టీలు ఇటువంటి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడలు వేస్తుండడంతో గ్రామ పంచాయతీల్లో పోటీ రసవత్తరంగా మారే పరిస్థితి ఉందని పలువురు అంచనా వేస్తున్నారు. నామినేషన్ దాఖలు చేసినా గాని ఉపసంహరణ గడువు నాటికి కొందరు అభ్యర్థులను మెప్పించి, నచ్చజెప్పి నామినేషన్లను విత్ డ్రా చేయించి ఏకగ్రీవం చేసేందుకు పలుచోట్ల నాయకులు కృషి చేస్తున్నారనే ప్రచారం కూడా సాగుతోంది.

## కాంట్రాక్ట్ కార్మికునికి రూ.50 వేలు ఆర్థిక సాయం...

### సాయం చేసిన సింగరేణి సివిల్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** సింగరేణి ఇల్లందు బంగ్లోస్ వద్ద డ్యూటీకి వెళ్తున్న సమయంలో ఇటీవల కారు ప్రమాదానికి గురై తీవ్ర అస్వస్థతతో ఆస్పటల్ పాలైన పి.లక్ష్మీనారాయణ అనే కాంట్రాక్ట్ కార్మికునికి గురువారం నాడు సింగరేణి కార్పోరేట్ సివిల్ అధికారులు, ఏఐటియుసి నాయకులు తోటి కార్మికులు కలసి విరాళాలు సేకరించి బాధితుని కుటుంబాన్నీ పరామర్శించారు. అతని కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అడిగిన వెంటనే విరాళాలు ఇచ్చి ఆర్థిక సహాయం అందజేసిన సింగరేణి అధికారులుకు, కాంట్రాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఏఈ కరుణాకర్ రెడ్డి, బంగ్లోస్ సివిల్ సూపర్వైజర్ ప్రసాద్, ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణా ఫర్, ఎస్ శివ, జి రంజిత్, వెంకటేశ్వర్లు, రాము ,రాజు, కృష్ణమూర్తి ,సుశీల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




## విష పూరిత సర్పాలను అడవిలో వదిలిపెట్టిన ప్రాణధార...

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాణధార ట్రస్ట్ నిర్వాహకుడు స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్, సభ్యుడు శ్రీకాంత్ (చోటు) గురువారం ఇళ్లల్లోకి చేరి భయభ్రాంతులకు గురిచేసిన పలు రకాల విష రహిత, విష పూరిత సర్పాలను సురక్షితంగా అదుపులోకి తీసుకొని అనంతరం అడవిలో వదిలిపెట్టారు. ఏజెన్సీ జిల్లాలో రోజు జనావాసాలు పాఠశాలలు కార్యాలయాలలో సర్పాలు రావడం, సమాచారం అందిన వెంటనే వాటిని సురక్షితంగా పట్టి అడవికి తరలించటం జరుగుతుందని ఆ సందర్భంలో స్థానికులకు సర్ప భయం నివారణ (ఒఫిడియో ఫోబియా)పాము కాటు రక్షణ చర్యల పై అవగాహన కోసం స్నేక్ రెస్క్యూ సభ్యులు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

## వీకే ఓసి ని సింగరేణి కార్మికులతో నడిపించాలి

### టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ..



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** వెంకటేష్ ఖని కోల్ మైన్ సింగరేణి కార్మికులతో నడిపించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ డిమాండ్ చేసారు. స్థానిక టీబీజీకేఎస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... సత్తుపల్లికి డిప్యూటేషన్ పై వెళ్లిన వారందరిని వెంటనే వీ కే కోల్ మైన్ కు తీసుకురావాలని కోరటం జరుగుతుందని, సింగరేణిలో కార్మికుల దొంగ మాటలు చెప్పి గెలిచినా రెండు యూనియన్లు ట్రాన్స్ఫర్ డిప్యూటేషన్ పైరావిలకు పరిమితం అయ్యాయని ఆరోపించారు. గత వంద సంవత్సరాల నుండి సింగరేణి ద్వారా కొత్తగూడెం ప్రాంతంలో సింగరేణి కార్మికులతో బొగ్గు తవ్వకాలు చేశారు. కొత్తగా ప్రారంభమైన వెంకటేష్ కోల్ మైన్ లో బొగ్గును ప్రెవేటు వారితో తవ్వకాలు చేయడానికి సింగరేణి యాజమాన్యం ప్రయత్నలు చేస్తూన్నట్లు తెలుస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ మెంబర్ ప్రసాద్, ఈశ్వర్, బోరింగ్ శంకర్, బ్రాంచ్ సెక్రటరీలు రవివర్మ, తిరుపతి, అశోక్, పిట్ సెక్రటరిలు జి ఎస్ శ్రీనివాసరావు, జైపాల్, సూర్యనారాయణ, విజయ్ భాస్కర్, ఆంజనేయులు, రాంబాబు, అశోక్ తదితులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 04**

గ్రామాల నిజమైన అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని నార్కెట్పల్లి మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బిళ్ళ కంటి శ్రీకాంత్ అన్నారు . గురువారం నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి జాల మంజుల సైదులు గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలను తమ అమూల్యమైన ఓట్లను భారతీయ జనతా పార్టీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల అభ్యర్థులకు వేసి గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండలంలో... రెండో రోజు నామినేషన్ల జోరు..

సర్పంచ్ స్థానాలకు 27, వార్డులకు 103 నామినేషన్లు ..
కేంద్రాలను సందర్శించిన జడ్పీ సీఈఓ నాగలక్ష్మీ








**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 4:** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ రెండవ రోజు గురువారం జోరుగా నామినేషన్ దాఖలయ్యాయి. గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు 27 నామినేషన్లు, వార్డులకు103 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. రెండు రోజులు మొత్తం 23 గ్రామ పంచాయతీల గాను సర్పంచ్ స్థానాలకు 34, వార్డులకు114 నామినేషన్లు దాఖలయ్యాయి. పడమట నర్సాపురం, కొమ్ముగూడెం నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధి కారి నాగలక్ష్మి సందర్శించారు. మొత్తం 6 నామినేషన్ల కేంద్రాల పరిధిలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి శాంతి భద్రతల పర్యవేక్షణ చేశారు. రెండో రోజు నామినేషన్ కేంద్రాల వద్ద రాజకీయ నేతల సందడి నెలకొంది. రెండో రోజు గ్రామ పంచాయతీల వారీగా దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. అనంతారం 1, బోజ్యాతండా 2, చింతలతండా 1, గాంధీనగర్ 2, గుండెపుడి 1, గుండ్లరేవు 1, కాకర్ల 2, కరివారిగూడెం 1, కొత్తూరు 1, మాచినేనిపేట1, మాచినేనిపేట తండా 2, నల్లబండబోడు 1, పడమట నర్సాపురం 1, పాపకొల్లు 3, సాయిరాంతండా 1, సూరారం 2, వెంగన్న పాలెం 1, మొత్తం 27 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకు దాఖ లయ్యాయి. వార్డులకు అనంతారం 8, బేతాళపాడు 1, బోజ్యాతండా 11, చింతలతండా 2, గాంధీనగర్ 2, గుండెపుడి 2, గుండ్లరేవు 10, కాకర్ల 9, కరివారిగూడెం 4, కొమ్ముగూడెం 12, మాచినేనిపేట 2, మాచినేనిపేట తండా 3, నల్లబండ బోడు 3, పాపకొల్లు 16, సాయిరాంతండా 5, పడమట నర్సాపురం 3, సూరారం 8, వినోబానగర్ 2, మొత్తం 103 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ గడువు చివరి రోజు శుక్రవారం ఆశావహులు ఎక్కువ మంది నామినేషన్లు వేసేందుకు కేంద్రాలకు తరలివచ్చే అవకాశం ఉంది.

# నామినేషన్ కేంద్రాలను ఎన్నికల పరిశీలించిన సాధారణ సర్వేశ్వర్ రెడ్డి

**కొత్తగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలు–2025 నామినేషన్ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు వి.సర్వేశ్వర్ రెడ్డి గురువారం జిల్లాలోని టేకులపల్లి, అల్లపల్లి, గుండాల మండలాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. టేకులపల్లి మండలంలోని గంగారం, అల్లపల్లి మండలంలోని అల్లపల్లి, మార్కోడు గ్రామ పంచాయతీలు, గుండాల మండలంలోని మామకన్ను, గుండాల గ్రామ పంచాయతీలు మరియు గుండాల ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ నిర్వహణ, అధికారులు చేపట్టిన ఏర్పాట్లు, అమలు చేస్తున్న నియమ నిబంధనలను పరిశీలకులు ప్రత్యక్షంగా పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతున్న విధానంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేస్తూ, అభ్యర్థులు, ప్రతినిధులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికలను పూర్తిగా



నిష్పక్షపాత, స్వేచ్ఛా వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సర్వేశ్వర్ రెడ్డి ఆదేశించారు. ఈ పరిశ్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలపై ప్రజలకు అవగాహన

పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్...



**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం లక్ష్మీదేవిపల్లి పోలీసు వారు లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రపురం గ్రామంలో ఉన్న ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంకు హాజరైన కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... ఎన్నికలు శాంతియుతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సవ్యంగా జరిగేలా ప్రజలు యువత మరియు స్థానిక నాయకులు ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా చూడాలని, గ్రామపంచాయతీ ఎన్నికలు కోడు అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడినట్లయితే వారి పైన చట్ట పరమైన కేసులు నమోదు చేయబడతాయని, తద్వారా ఎవరు ఎన్నికల సమయంలో గొడవలు తగాదాలు పెట్టుకోకుండా ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రామప్రజలు, నాయకులు, చుంచుపల్లి సిఐ ఆర్. వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై జి. రమణారెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలపై పోలీసుల నజర్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 04, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో చట్ట విరుద్ధంగా ఏ కార్యకలాపాలు నిర్వహించినా చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించినా, ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం చేసినా కోడ్ ఉల్లంఘనగా పరిగణిస్తారు. మద్యం అమ్మకాలపై ఆంక్షలు ఉంటాయి. అక్రమంగా నిల్వ ఉంచినా, పంచుతూ పట్టుబడినా, గొలుసు దుకాణాలు ఏర్పాటు చేసినా, అబ్కారీ చట్టం ప్రకారం జరిమానాతో పాటు జైలుశిక్ష పడుతుందని హెచ్చరిస్తున్నారు. బెదిరింపు లకు పాల్పడితే.. సర్పంచిగా పోటీ చేయాలనే ఆసక్తి చాలా మందిలో ఉంటుంది. కొందరు ఇతర అభ్యర్థులను పోటీ నుంచి తప్పుకోవాలని అవతలి వారిని బెదిరింపులకు గురి చేస్తారు. ఇలాంటి సందర్భంలో బాధిత వ్యక్తి ఇచ్చే ఫిర్యాదుపై పోలీసులు విచారణ జరిపి బీఎన్ఎస్ సెక్షన్ 506 కింద కేసు నమోదు చేస్తారు. 144 సెక్షన్ ఉల్లంఘిస్తే.. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 కింద నిషేధాజ్ఞలు అమలు చేస్తారు. నలుగురి కన్నా ఎక్కువ మంది ఒకచోట గుమి గూడి ఉండొద్దు. అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించొద్దు. దీనిని ఉల్లంఘిస్తే 188 చట్టం కింద కేసు నమోదు చేస్తారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## సాయిబాబా ఆలయంలో దత్త జయంతి...



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి సాయినగర్లో గురువారం దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీపాద వల్లభ దత్తాత్రేయ స్వామి వారికి, శ్రీ షిరిడి సాయిబాబా వారికి పాలాభిషేకము భక్తులచే నిర్వహించారు. అనంతరం అలంకరణ సేవా వివిధ పూలమాలలతో సాయిబాబాను అలంకరించారు. ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల 103వ జయంతి ఉత్సవాలు

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**



అమర గాయకుడు, తెలుగు ప్రజల ఆరాధ్య సంగీత దర్శకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి కార్యక్రమం స్థానిక స్టార్ చిల్డ్రన్స్ హైస్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది. పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ఘంటసాల చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజుగౌడ్ మాట్లాడుతూ... తెలుగు ప్రజల గుండెల్లో ఘంటసాలపాటలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. సినిమాలలో వేలది పాటలు పాడి తెలుగు భాషకు, సాహిత్యానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు పొందాయన్నారు. జనవరిలో ఘంటసాల పాటల కార్యక్రమం కళాపరిషత్ నిర్వహిస్తుందన్నారు. స్టార్ చిల్డ్రన్ స్కూలు కరస్పాండెంట్ భాస్కరరావు, యస్.జె.కె అహమ్మద్, గాయకుడు నూతక్కిగాంధి పాల్గొన్నారు.

## సర్పంచ్ పదవి.. భారం కాకూడదు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:** ప్రస్తుతం ఏ ఊరిలో చూసినా... గ్రామపంచాయతీ ఎన్నికలపైనే చర్చ సాగుతోంది. ప్రజలకు సేవ చేయడానికి నిజంగా ఈ పదవి మంచి వేదిక. అయితే కొందరు పట్టు దలకు పోయి.. ఎలాగైనా సర్పంచి పదవిని గెలుచు కోవాలనే ఉద్దేశ్యంతో ఆర్థిక స్థోమత లేకపోవడంతో అప్పులు చేస్తుంటారు. ఎన్నికల సందర్భంగా విందులు, వినోదాలు, ఓటర్లకు డబ్బుల పంపిణీ వంటి వాటికి తమ స్థాయికి మించి ఖర్చు పెడుతున్నారు. తరువాత గెలిచినా.. ఓడినా.. చేసిన అప్పులు తీర్చలేక సతమత మవుతుంటారు. ప్రజలకు సేవ సంగతి అటుంచితే.. నలుగురిలో నవ్వుల పాలవుతారు. ఇటీవల ఓ మాజీ సర్పంచి ఇదే విషయాన్ని వివరిస్తూ రోదించడం.. సర్పంచి పదవి వద్దంటూ వేడుకోవడం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది.

# రైతు వ్యతిరేక సీడ్స్ ముసాయిదా ప్రతులను 8న దగ్ధం చేయాలి

### -రైతు సంఘం పిలుపు

### -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

ముదిగొండ, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన సీడ్స్ ముసాయిదా చట్టం మరియు విద్యుత్ సవరణ బిల్లు రైతాంగానికి తీవ్రంగా వ్యతిరేకమని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ విమర్శించారు. గురువారం ముదిగొండ మచ్చ వీరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంయుక్త కిసాన్ సంఘం పిలుపు మేరకు ఈ నెల 8న దేశవ్యాప్తంగా గ్రామాల్లో సీడ్స్ ముసాయిదా ప్రతులు, విద్యుత్ సవరణ బిల్లుల ప్రతులను దహనం చేసే కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.కార్పొరేట్ కంపెనీలకు లాభదాయకంగా, రైతులకు నష్టదాయకంగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను తీసుకొచ్చిందని సాగర్ మండిపడ్డారు. రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, రైతులు ఈ దహన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.




రాష్ట్రంలోని జిల్లా, మండల స్థాయిల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, రాయల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కందుల భాస్కర్‌రావు పాల్గొన్నారు.

## గొర్రెల చోరీలకు పాల్పడిన ముఠా అరెస్టు

వరంగల్ క్రైం డిసెంబర్ 4 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులతో పాటు వీరికి సహకరించిన మరో నిందితుడిని గీసుగొండ పోలీసులు అరెస్టు చేసారు. నిందితుల నుండి లక్ష అరవై వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితుల్లో నర్సంపేటకు చెందిన బాదవత్ సాయి చరణ్ ఆలియాస్ సిద్దు 19, పోచమ్మమైదాన్ కు చెందిన యం.డి గౌస్ పాషా18, కాశిబుగ్గకు చెందిన కోట విశ్వతేజ 18, ఇల్లందకు చెందిన రాయపురం సాయి 23, అంగడి వెంకన్న 45లు గా గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి మామూనూర్ ఏసీపీ వెంకటేశ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుల మధ్య గతంలో పరిచయంతో వరంగల్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడి పలుమార్లు జైలుకు పోయారు. నిందితులు తమ పంథాను మార్చుకోలేక గ్రామాల్లో వుండే గొర్రెలను చోరీ చేసి వాటిని విక్రయించడం మొదలు పెట్టారు. గ్రామాల్లో రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో సెల్ఫ్ డ్రైవ్ కారులను కిరాయికి తీసుకొని ఆ కార్లల్లో వచ్చి గొర్రెలను దొంగిలించి కారులోకి ఎక్కించుకోని పారిపోయేవారు. చోరీ చేసిన గొర్రెలను నిందితులు వర్ధన్న పేట ప్రాంతానికి చెందిన మాంస వ్యాపారం చేసే అంగడి వెంకన్నకు విక్రయించే వారు. నిందితులు ఇదే తరహాలో నాలుగు గొర్రెలను గీసుగొండ, మామూనూర్, మిల్స్ కాలనీ, మడికొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారు. గీసుకొండ పరిధిలో కొమ్మాల గ్రామ శివారులో ఇంట్లో ఎవరూ లేనిది గమనించి ఇంటి తాళం పగలగొట్టి 1,05,000 దొంగిలించారు. గీసుకొండ పరిధిలో జరిగిన చోరీలపై ఫిర్యాదులు రావడంతో కేసులు నమోదు చేసుకున్న పోలీసులు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించి ఉకల్ హవేళి క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించి కార్లలో ప్రయాణిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలు అంగీకరించారు.

## అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

గత కొద్ది రోజులుగా ఈనెల 13 వ తేదీన జరిగే జాతీయ మెగా లోకదాలత్ లో పెండింగ్ ట్రాఫిక్ చలానాలు డిస్కౌంట్ తో పరిష్కారం చేసుకోవచ్చు అని కొంత మంది వీడియోల తో అసత్యప్రచారం చేస్తున్నారు. కానీ పెండింగ్ ట్రాఫిక్ చలానాలు డిస్కౌంట్ తో పరిష్కారం చేసుకోవచ్చు అనే ఉత్తరువులు ఉంటే ప్రభుత్వం, పోలీస్ డిపార్టుమెంటు నుండి తప్పకుండా ప్రకటన వస్తుంది. ఇప్పటి వరకు అటువంటి ఉత్తరువులు ఏమి లేవు. అలాగే సామజిక మాధ్యామాలలో అసత్య ప్రచారం చేసి ప్రజలను గందరగోళం కి గురి చేయవద్దని పోలీస్ వారి విజ్ఞప్తి. మరియు వాహనందారులు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి చలానాల బారిన పడవద్దు.

## నిబంధనల మేరకు దివ్యాంగులకు అన్ని వసతులు అవకాశాలు కల్పిస్తాం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :

నిబంధనల మేరకు దివ్యాంగులకు అన్ని వసతులు, అవకాశాలు కల్పిస్తాము"అని వీసీ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయం సెనెట్ హాల్‌లో గురువారం ఉదయం 10.30 గంటలకు"ఇంటర్నేషనల్ డే ఆఫ్ పర్సన్స్ విత్ డిఫరెంట్లీ ఏబుల్డ్ సందర్భంగా విశ్వవిద్యాలయ సెల్ ఫర్ డిఫరెంట్‌లీ ఏబుల్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, "నిబంధనల ప్రకారం దివ్యాంగులకు అన్ని వసతులు, అవకాశాలు కల్పించడానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎ. రాజు కార్యక్రమాని కి అధ్యక్షత వహించారు. వీసీ ప్రతాప్ రెడ్డి కొనసాగిస్తూ, పరిపాలన భవనంలో లిఫ్ట్ సౌకర్యాన్ని ప్రారంభించినట్లు, హ్యూమానిటీస్ బిల్డింగ్ మరియు దూరవిద్యా కేంద్రంలో కూడా త్వరలో లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు. 'వైకల్యం అడ్డంకికాదు సంకల్పమే శక్తి' అని విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యత గల లాప్‌టాప్‌లు అందజేస్తామని, పీజీ విద్యార్థులకు కూడా ఈ సదుపాయం కల్పించనున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయం అంతర్గత రవాణా కోసం దివ్యాంగులకు ప్రత్యేక వాహనం కోసం ప్రణాళికలు సమర్పిస్తామని చెప్పారు. దివ్యాంగుల కోసం అందుబాటులో ఉన్న పలు ప్రభుత్వ జీఓలను వినియోగించుకోవాలని, వికలాంగుల చట్టం అత్యంత శక్తివంతమైందని, అవమానాన్ని అలంకారంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కే. అనితా రెడ్డి, కాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. చెస్, క్యారమ్ పోటీల విజేతలు బి. స్రవంతి, జి.రజిత, చి.గోపి, బి.రాంబాబు, చి. ఆంజనేయులు, బోస్కొ నాగరాజు, ఎం. భూపాల్ రెడ్డి, ఎన్. చంద్రమోహన్, డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోద్ కు మెమెంటోలు అందజేశారు. తెలుగు విభాగంలో పీహెచ్‌డీ పూర్తిచేసిన శారద, 10వ ఆసియన్ పారా తైక్వాండో ఛాంపియన్ మాచర్ల కృష్ణవేణి లను శాలువాలతో సత్కరించారు.

## డయల్ యువర్ డిఎం కి విశేష స్పందన

### వరంగల్ 2 డిపో మేనేజర్

### యం. రవిచందర్

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వరంగల్ 2 డిపోలో బుధవారం జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కి విశేష స్పందన లభించింది అని వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ అన్నారు. బుధవారం 12 గంటల నుండి ఒంటిగంట వరకు జరిగిన ఈ ప్రోగ్రాం లో పదిమంది ప్రయాణికులు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేశారు. అత్యధికంగా ములుగు జిల్లా నుండి 8 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. ప్రధానంగా పొట్లాపూర్ కి ప్రస్తుతం నడుస్తున్న ట్రిప్పు తో పాటు మరొక ట్రిప్పు అదనంగా కావాలని అడిగారు. అలాగే మరికొంతమంది ములుగు దగ్గర ఉన్న ఘట్టమ్మ పాయింట్ వద్ద బస్సు ఆపడం లేదని డిఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన డిపో మేనేజర్ రవిచందర్ పై సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని ఫోన్ చేసినవారికి హామీ ఇచ్చారు. డిపో మేనేజర్ యం. రవిచందర్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ భవాని, మరియు కస్టమర్ రిలేషన్స్ కోఆర్డినేటర్ శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.




## శాంతి నిలయంలో ఘనంగా పుట్ట జహ్నావి జన్మదిన వేడుకలు

బోనకల్, ప్రభాతవార్త :




మండల కేంద్రంలో స్థానిక శాంతి నిలయం నందు సత్తుపల్లి కి చెందిన వాస్తవ్యులు పుట్ట రాణి, నాగేశ్వరరావు ( లేటు ) కుటుంబ సభ్యుల రెండోవ కుమారుడు పుట్ట కిరణ్,సంధ్య ల కుమార్తె జాహ్నవి జన్మదిన వేడుకలు గురువారం నాడు ఘనంగా శాంతి నిలయంలోని నిర్వహించారు అనంతరం అనాథ దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట రాణి కుటుంబ సభ్యులు కుటుంబం మాట్లాడుతూ.జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ. తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న ధివ్యంగులకు చేయుత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముట్టికుంట్లలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పిల్లలమర్రి నాగేశ్వరావును అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### -జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి

బోనకల్, ప్రభాత వార్త :



మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధం నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు బోయినపల్లి వెంకటేశ్వర్లు, దుగ్గి భద్రయ్య, షేక్ షరీఫ్, బంధం నాగేశ్వరరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, నరేందర్, అమిరేసి సీతయ్య, బోయినపల్లి మురళి, షేక్ ముస్తఫా, షాజహాన్, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

## తడిచెత్త, పొడిచెత్త, హానికరం

కాజీపేట్ డిసెంబర్4(ప్రభాతవార్త)

జి.డబ్ల్యూ.ఎం.సీ నగర మేయర్, గుండు. సుధారాణికమీషనర్, సీ.ఎం.హెచ్.ఓ,రాజారెడ్డి ఆదేశాల మేరకు 64 డివిజన్ మడికొండ ఉనికిచర్లలో స్థానిక కార్పొరేటర్ ఆవాల. రాధిక రెడ్డి, తడి చెత్త,పొడి చెత్త,హానికరం చెత్త వేరు వేరు చేసి ఇవ్వలని ప్రతి ఇంటికి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటో కి ఇవ్వాలని, వలంటీర్స్ ని కేటాయించి,ప్రజలలో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చేయి చేయి కలుపుదాం తడి చెత్తని మరియు పొడి చెత్తను వేరు చేద్దాం అనే నినాదంతో ముందుకు వెళుతూ స్వచ్ఛ వరంగల్ గా నిర్మిద్దాం అన్నారు.

# బ్యాట్‌తో హ్యాట్రిక్ దిశగా చందునాయక్

**-మూడవ సారి సర్పంచ్‌గా బరిలోకి ..**
**-తండ్రి ఆశయాలతోనే జనంలోకి ...**
**-గతంలో చేసిన అభివృద్ధి పనులే వజ్రయుధం**
**-లక్ష్మీపురంకు తరలివెళ్ళిన నర్సరీను వెనక్కి తీసుకొచ్చేందుకు ప్రయత్నం**
**-నర్సరీ నిర్వహణ స్వయం సహాయక బృందాలకు అప్పగించేందుకు కృషి**
**-వినూత్న నిర్ణయాలతో ఈ సారి సమరం**
**-ఆకట్టుకునే అష్టసూత్ర పథకం**
**-సమస్యలు తెలిసిన చందుకే పట్టం కట్టాలని ప్రజల నిర్ణయం**

**సారపాక,ప్రభాతవార్త :**

బ్యాట్ గుర్తుతో ఈ సారి సారపాక సర్పంచ్ ఎన్నికల్లో చందునాయక్ హ్యాట్రిక్ కొట్టనున్నారు. జనం వద్దకు ఆయన ప్రచారం నిమిత్తం వెళ్తుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సారి సవాలక్ష సమస్యలతో నలిగిన ప్రజలు ప్రజాకాంక్ష తెలిసిన చందునాయక్‌కే నాయక్‌కే పట్టం కట్టాలని భీష్మించారు. వివరాలలోకి వెళితే .. సారపాక సర్పంచ్ చరిత్రలో ఆయనది ఒక చెరగని ముద్ర ...! రాజకీయ పార్టీతో సంబంధం లేదు .. ప్రజాక్షేమమే ధ్యేయం ...! తన తండ్రి రాజునాయక్ 20 సంవత్సరాలు సర్పంచ్‌గా పనిచేయగా ... అదే ఒరవడిని అందిపుచ్చుకున్న చందునాయక్ గతంలోనే రెండు సార్లు సారపాక పంచాయతీగా సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం...! సారపాక పంచాయతీ పరిధిలో గల ఏ వీధిలో చూసిన చందునాయక్ యొక్క మార్క్ లేకుండా ఉండదంటే అతిశయోక్తి కలుగకమానదు...! దీనికి కారణం ఆయన సర్పంచ్ ఉన్న హయాంలో వేయించిన సీసీ రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు, రోడ్డు వెడల్పులు, ఐటీసీ ద్వారా స్థానికులకు కల్పించిన ఉపాధి అవకాశాలువంటివి..! కాగా గత 8 యేండ్లుగా పంచాయతీ పాలకవర్గం లేక, ప్రత్యేకాధికారుల పాలనలో వారు చేసిందే చట్టంగా .. ఆడిందే ఆటగా మగ్గిపోయిన ప్రజలు ఈ సారి ఎలాగైనా తమ సమస్యలు తెలిసిన చందునాయక్‌ను గెలిపిందేందుకు నిర్ణయించుకున్న అంశం బాహటంగా చర్చించుకుంటున్నారు. గత 8 సంవత్సరాల తరువాత పెద్ద పంచాయతీగా ఉన్నటువంటి సారపాక గ్రామ పంచాయతీలో స్థానిక ఎన్నికల ప్రక్రియ వాడీ వేడీగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఔత్సాహికులు పంచాయతీ బరిలో దిగి సర్పంచ్‌గా తమ అదృష్టాన్ని పరీక్షించే పనిలో పడ్డారు. ముఖ్యంగా ఈ ఎన్నికలలో యువత ఉత్సాహంతో పంచాయతీ పోరులో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. పైగా గెలుపు తమదేనని వారు ధీమా వ్యక్తం చేయడం విశేషం. కాగా ఇదే సమయంలో గత రెండు దఫాలుగా సారపాక సర్పంచ్ గా గెలుపొందిన ధరావత్ చందు నాయక్ మరో సారి స్వతంత్ర అభ్యర్థిగా పంచాయతీ బరిలో దిగి హ్యాట్రిక్ కొట్టనున్నారు. చందు నాయక్ సైతం తన గెలుపు పట్ల అమిత విశ్వాసంతో ఉన్నారు. తొలిసారిగా 1970వ దశకంలో ఏర్పడ్డ సారపాక పంచాయతీ తొలి సర్పంచ్ ప్రస్తుత అభ్యర్థి చందు నాయక్ తండ్రి రాజు నాయక్ కావడం గమనార్హం. ఆ నాడు 1200 వరకు ఓటర్లు ఉన్న సారపాక నేడు సుమారు 20 వేలకు చేరుకుంది. తండ్రి రాజు నాయక్ సుమారు 20 సంవత్సరాల వరకు ఏకదాటిగా సర్పంచ్ గా పని చేశారు. ఆ తరువాత రెండు దఫాలు సర్పంచ్ గా ఎన్నికైన చందు నాయక్ హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. సారపాక పంచాయతీ ఆదాయం 18 లక్షల వరకు ఉన్న సమయంలో తన ప్రాతినిధ్యం వల్ల సారపాకలో ఉన్న ఐటీసీ నుంచి పన్ను రూపేణ రాబట్టిన నిధులతో పంచాయతీ ఆదాయాన్ని ఒక కోటి యాభై లక్షల వరకు పెంచడం జరిగిందని ఈ సందర్భంగా చందు నాయక్ వెల్లడించారు. దీనితో పాటు సారపాకలో వాటర్ స్కీమ్స్, కల్యాణ మండపంతోపాటు 85 శాతం వరకు సీసీ రోడ్లు, అనేక డ్రైనేజీల నిర్మాణం, నర్సరీలు తహయాంలోనే ఏర్పాటు చేశారు. తన తండ్రి రాజునాయక్ హయాంలో సుమారు 4వేల మందికి ఇళ్ల స్థలాలనుపంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా,



రాజకీయాలకుఅతీతంగా తాను చేసిన సేవా కార్యక్రమాల ద్వారా సారపాకలోనిప్రతీ కుటుంబం లబ్ధిపొందడం, కాబట్టి గెలుపునకు ఎలాంటి అవరోదాలు లేవని, ప్రజలు మరోసారితనను కోరుకుంటున్నారని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తంచేశారు.

**-గతంలో చేసిన అభివృద్ధి పనులే వజ్రయుధం**

చందు నాయక్ గత పాలనలో సారపాక రూపురేఖలు మారాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా నామమాత్రంగా ఉన్న ఐటీసీ కంపెనీ పన్నుల వసూలులో ఆయన చూపిన చొరవ సంచలనం సృష్టించింది. గతంలో కేవలం రూ. 18 లక్షలుగా ఉన్న పన్నును, అధికారులతో పోరాడి మరీ ఏటా రూ. 1 కోటి 56 లక్షలకు పెంచడం ఆయన పరిపాలనా దక్షతకు నిదర్శనంగా నిలిచింది. అంతేకాకుండా ఇంటింటికీ మంచినీరు, గ్రామ ఫంక్షన్ హాల్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం, పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు.

**-లక్ష్మీపురంకు తరలివెళ్ళిన నర్సరీను వెనక్కి తీసుకొచ్చేందుకు ప్రయత్నం**
**-నర్సరీ నిర్వహణ స్వయం సహాయక బృందాలకు అప్పగించేందుకు కృషి**

సుమారు 8 సంవత్సరాల క్రితం సారపాకలో వుడ్‌యార్డ్ సమీపంలో ఉన్న ఐటీసీ పీఎస్‌పీడీకు సంబంధించిన నర్సరీ లక్ష్మీపురం గ్రామంకు తరలి వెళ్ళింది. దీంతో స్థానిక మహిళలు ఉపాధి కోల్పోయి ఇంటికే పరిమితం అయ్యి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ అనేకయేండ్లుగా నర్సరీని నమ్ముకుని కొంతమంది మహిళలను అందులో పనిచేసేందుకు ఉంచగా .. వారు సారపాక నుంచి లక్ష్మీపురం వెళ్ళి వచ్చేందుకు వీరికే అదనంగా ప్రయాణ చార్జీలు పడుతున్నాయి. ఇటువంటి పరిస్థితిని గ్రహించిన చందునాయక్ ఎలాగైనా నర్సరీను లక్ష్మీపురం నుంచి సారపాకకు తిరిగి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని ఆయన సారపాక వాసులకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వెల్లడించారు. నర్సరీ నిర్వహణను స్వయం సహాయక బృందాలకే అప్పగించేలా కృషి చేస్తానని, నర్సరీ ద్వారా సుమారు 2వేల మందికి పైగా మహిళలు ఆర్థికంగా లబ్ది పొందేందుకు వెసులుబాటు అవుతుందని తెలియజేశారు.

**-వినూత్న నిర్ణయాలతో ఈ సారి సమరం**
**-ఆకట్టుకునే అష్టసూత్ర పథకం**

కాగా ఈ సారి వినూత్న నిర్ణయాలతో బరిలో చందునాయక్ నిలుచోనున్నారు. ఇందు కొరకు ఆయన ఆకట్టుకునే అష్టసూత్ర పథకం పేరిట పలు సమస్యలను పరిష్కరించేందుకు నిర్ణయించారు. ఈ మేరకు తన ఎజెండాను విడుదల చేశారు... 1.మౌలిక వసతులు: పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ మరియు నూతన వీధిదీపాల ఏర్పాటు, 2.తాగునీటి సరఫరా: పాత బోర్లకు మరమ్మతులు, అవసరమైన చోట కొత్త బోర్లు, వాటర్ ట్యాంకుల నెలవారీ శుభ్రత, 3.ఉపాధి కల్పన: స్థానిక నిరుద్యోగ యువతకు వారి విద్యార్హతల ఆధారంగా ఐటీసీలో ఉద్యోగ అవకాశాల కోసం కృషి, 4.గృహ నిర్మాణం: పేద, మధ్య తరగతి ప్రజలకు హౌసింగ్ సమస్యల పరిష్కారం, 5.సామాజిక భరోసా: వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సహాయ సహకారాలు అందించడం, 6.పారిశుద్ధ్యం: వారానికి ఒకసారి స్పెషల్ డ్రైవ్ ద్వారా గ్రామ శుభ్రత, చెత్త సేకరణ, 7.ఆరోగ్యం: క్రమం తప్పకుండా ఫాగింగ్, దోమల నియంత్రణ, ఉచిత ఆరోగ్య శిబిరాలు, 8.విద్య, మహిళా సంక్షేమం: పాఠశాలల అభివృద్ధి, మహిళలకు స్వయం ఉపాధి దిశగా ప్రోత్సాహం వంటి ఆశాలపై దృష్టి సారించనున్నట్లు ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు.

## చెక్‌పోస్టుల పనితీరును ప్రత్యక్షంగా

# పరిశీలించిన అబ్సర్వర్ పి. లావణ్య

**కొత్తగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**

జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణను మరింత ప్రభావవంతంగా నిర్వహేందుకు నియమితులైన ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్సర్వర్ పి. లావణ్య గురువారం ప్రత్యేక పర్యటన చేపట్టారు. ఆమె మొరంపల్లి బన్జార్ ఎస్ఎస్టీ చెక్ పోస్ట్, యెదుల్ల బయ్యారం చెక్ పోస్టను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన తనిఖీ వ్యవస్థ, వాహనాల పరిశీలన, నగదు-వస్తువుల కదలికలపై అమలు చేస్తున్న నియంత్రణ చర్యలను విపులంగా పరిశీలించారు. సంబంధిత అధికారులకు దోహదపడే విధంగా ఎన్నికల నిర్వహణ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. తరువాత ఆమె పినాపాక, మనుగూరు, కరకగూడెం, ఆశ్వాపురం మండలాల్లో పనిచేస్తున్న ఎన్నికల వ్యయ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల వ్యయ నియంత్రణ పారదర్శక ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని పేర్కొన్నారు.



వ్యయ పర్యవేక్షణ బృందాలు నిబంధనలకు అనుగుణంగా, ఎటువంటి ఆలస్యం లేకుండా, అత్యంత నిష్పాక్షికంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అనుమానాస్పద లావాదేవీలు, నగదు, మద్యం, విలువైన వస్తువుల రవాణాపై కఠిన నిఘా పెట్టాలని, ప్రజల సహకారాన్ని పెంపొందించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం లైజనింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎక్స్పెండిచర్ అబ్సర్వర్ ఎన్నికల వ్యయ పర్యవేక్షణలో సమన్వయం, సమాచార వినిమయం, చెక్‌పోస్టులలో అప్రమత్తత వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు.

## నామినేషన్ కేంద్ర్రాలను ఎన్నికల పరిశీలించిన సాధారణ సర్వేశ్వర్ రెడ్డి

**కొత్తగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికలు-2025 నామినేషన్ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు వి.సర్వేశ్వర్ రెడ్డి గురువారం జిల్లాలోని టేకులపల్లి, అల్లపల్లి, గుండాల మండలాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. టేకులపల్లి మండలంలోని గంగారం, అల్లపల్లి మండలంలోని అల్లపల్లి, మార్కోడు గ్రామ పంచాయతీలు, గుండాల మండలంలోని మామకన్ను, గుండాల గ్రామ పంచాయతీలు మరియు గుండాల ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ నిర్వహణ, అధికారులు చేపట్టిన ఏర్పాట్లు, అమలు చేస్తున్న నియమ నిబంధనలను పరిశీలకులు ప్రత్యక్షంగా పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతున్న విధానంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేస్తూ, అభ్యర్థులు, ప్రతినిధులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికలను పూర్తిగా నిష్పక్షపాత, స్వేచ్ఛా వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సర్వేశ్వర్ రెడ్డి ఆదేశించారు. ఈ పరిశ్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## దత్తాత్రేయ స్వామి వారి మందిరం అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త:

శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి సందర్భంగా నేడు శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారి మందిరం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గారు శ్రీ ఉరిమెళ్ళ కృష్ణ ప్రసాద్ మరియు లక్ష్మీ దంపతులచేత ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ చైర్మన్ దంపతులు ఉరిమెళ్ళ.కృష్ణ ప్రసాద్, లక్ష్మి .ట్రస్టీలు జనగాం. నవీన్,సింధుజ,శ్రీజ ఖమ్మం 37 వ డివిజన్ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా గారు,సుడా డైరెక్టర్ షేక్ ముక్తార్,శ్రీ లక్ష్మీ బాలాజీ సేవా సమితి గ్రూప్ అధ్యక్షులు వద్దే.లక్ష్మి .గ్రూప్ సభ్యులు, వికాస తరంగిణి సేవా సమితి అధ్యక్షులు పోలా. శ్రీనివాస్,గ్రూపు సభ్యులు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా మహిళ అధ్యక్షురాలు నాగమణి కనగంటి,విశ్వహిందూ పరిషత్తు జిల్లా సేవా విభాగ్ వల్లభనేని ఉష,విశ్వహిందూ పరిషత్ పసుమర్తి రవి,జిల్లా విభాగ్ ,ట్రస్ట్ సభ్యులు జయంతి. సుగుణమ్మ, మామిళ్ళపల్లి.జయశ్రీ, పొల్సాయి మధుమోహన్,వరిష. కృష్ణ ప్రసాద్,గుమ్మడవెల్లి సంతోష్,సుగ్గల. రాజారావు,గంటా. రాంబాయి,వత్స వాయి. ఉమాదేవి,ఉరిమెళ్ళ. రవికుమార్,ఉరిమెళ్ళ విజయ్ కుమార్, గుండెపునేని.రాజా, కుంచపర్తి.కళావతి, వెంకటరమణ,సామూహిక ఉచిత అనఘాష్టమి వ్రతాలు, గోమాత పూజ,దత్తాత్రేయ స్వామి వారి నామ స్మరణ, లక్ష్మీ గణపతి దత్తాత్రేయ స్వామి హోమాలు, స్వామి వారికి వివిధ రకాల అభిషేకాలు చేయటం జరిగింది. స్వామి వారి ప్రసాదాన్ని మహా అన్నప్రసాద వితరణ లో భక్తులు మూడు వేల మంది కి పైగా పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు

## కవి రమేష్ కు హరిదా కవితా పురస్కారం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త:



ఖమ్మంకు చెందిన కవి,రచయిత ప్రభుత్వ ఉపాధ్యాయులు కటుకోర్యుల రమేష్ ప్రతిష్టాత్మకమైన సరస్వతి రాజ్ హరిదా అంతర్జాతీయ ఉత్తమ తెలంగాణ కవిత 2025 పురస్కారం ను అందుకున్నారు. గురువారం నిజామాబాద్ లోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ లో జరిగిన సాహిత్య సభ అందెశ్రీ స్మారక వేదికపై సాహితీ పెద్దలు రమేష్ ను ఘనంగా సన్మానించి పురస్కారం అందజేశారు.కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం బాధ్యులు ఘనపురం దేవేందర్,సంతోష్ కుమార్,సాహితీ వేత్తలు నాలేశ్వరం శంకరం, సంగిశెట్టి శ్రీనివాస్ , వరికుప్పల యాదగిరి తదితరులు ఉన్నారు. రమేష్ తెలంగాణ మాండలిక భాషలో రాసిన "ఉగ్గబట్టలేక "అనే కవితకు ఈ పురస్కారం లభించింది. .కవి రమేష్ కు పురస్కారం లభించటం పట్ల తెలంగాణ సాహితీ రాష్ట్ర కమిటీ,ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## బొజ్జలగూడెం గ్రామపంచాయతీలో సిపిఐ అభ్యర్థి నామినేషన్

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:



ఉమ్మడి బంగారుచిలక బొజ్జలగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ నామినేషన్ కి సిపిఐ ఉమ్మడి పంచాయతీ నాయకత్వం మద్దతుగా పాల్గొంది. బొజ్జలగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ నామినేషన్ లో సిపిఐ నాయకత్వం జిల్లా సమితి సభ్యులు ధారా శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ కంఠం సత్యనారాయణ, సీనియర్ నాయకులు జోగరామయ్య, పారిపర్తి రాజు, జోగా రాజబాబు, మోహన్, ముత్తయ్య, వర్ష వసంత్, నాగేష్, చంద్రరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మినీ ముంబై గా పిలవబడే సారపాకలో స్థానిక ఎన్నికలు

**శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్య లు**

**ర్యాలీలకు అనుమతి తప్పనిసరి**

**మైక్ వెహికల్ ప్రచార అనుమతి తప్పనిసరి**

**ప్రచార సమయంలో సమస్య రాకుండా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత అభ్యర్థిదే**

**డి.ఎస్.పి సతీష్ కుమార్**

సారపాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

మినీ ముంబై గా పిలవబడే సారపాకలో శాంతియుత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవాలని డి.ఎస్.పి సతీష్ కుమార్ అన్నారు. తొలిదశ స్థానిక ఎన్నికలు ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న సందర్భంగా గురువారం



సారపాక పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ అభ్యర్థులుగా, వార్డు సభ్యుల అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చినది వారు స్థిరపడుతున్నారు. భారతదేశం మొత్తంలో అన్ని భాషలకు సంబంధించిన కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నారని తెలిపారు.సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసే వారికి మైక్ వెహికల్ ప్రచార అనుమతి తప్పనిసరిగా తాసిల్దార్ అనుమతి తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రచార సమయంలో ర్యాలీలకు ఎంతమంది వస్తున్నారు వాహనాలు ఉపయోగించేవాటి వివరాలు తో కూడిన అనుమతి తీసుకోవాలని వివరించారు. ప్రచార సమయంలో ఒకరికొకరు వెదురు పడకుండా సమస్యలు సృష్టించకుండా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత పోటీ చేసే అభ్యర్థుల దేనని పేర్కొన్నారు. 50వేల జనాభా ఉన్న గ్రామంలో తెలంగాణ ఏర్పడిన నాటి నుండి తొలిసారి స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సందర్భాన్ని అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. అభ్యర్థి ఖర్చులకు సంబంధించి ప్రతి అంశాన్ని ఎన్నికల అబ్జర్వర్ గమనిస్తూ ఉంటారని తెలియజేశారు. డబ్బు పంచుతున్నట్లు తెలిసిన మద్యం పొంచుతున్నట్లు తెలిసిన స్టాక్ ఉన్నట్టు తెలిసిన వెంటనే సీజ్ చేసే సంబంధిత అభ్యర్థుల సంబంధించి కేసులు నమోదు చేయడానికి వెనకాడ మని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విషయమై తనకు ఫిర్యాదులందుతే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు పంచాయతీ ఈవో మహేష్ సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల పోటీ చేసే అభ్యర్థులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, వెయ పరిశీలకులు లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జడ్ పి సిఈ ఓ నాగలక్ష్మి తో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో!!ఇంచార్జి డి పి ఓ సుధీర్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద బాస్ పదవి కాలం పొడిగింపు జరిగేనా..?

కొత్తగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

బొగ్గు ఉత్పత్తి తో పాటు వివిధ థర్మల్, సోలార్ పవర్ లో, వివిధ ఖనిజాల వెలికితీత రంగంలో సైతం దేశ, విదేశాలు విస్తరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న సింగరేణి సంస్థ పెద్ద బాస్ కు పదవీకాలం పొడిగించే విషయం ఇప్పుడు సందిగ్ధంలో పడినట్లు తెలుస్తోంది. సంస్థలో డైరెక్టర్ ఫైనాన్సుగా బాధ్యతలు చేపట్టిన పెద్ద బాస్ ఈనెల 5వ తేదీ నాటికి ఏడేళ్ళ పూర్తి అవుతాయి... అదేవిధంగా సంస్థ పెద్దబాసుగా బాధ్యతలు చేపట్టి ఈ నెలాఖరుతో రెండేళ్ల పూర్తవుతాయి ఈలోపే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి పదవి కాలం పొడిగింపునకు సంబంధించిన ఆదేశాలు రాకపోవడంతో పెద్దబాస్ కు ఎక్స్టెన్షన్ ఆందోళన పట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసే ప్రయత్నం చేసిన అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నీ సైతం సంప్రదించిన స్పందించకపోవడం, డిప్యూటీ సీఎం ను కలిసి ఫైల్ పంపించిన అది సీఎం టేబుల్ పైకి చేరకపోవడంతో పదవీకాలం పొడిగింపు లేనట్లేనా.? అనే అనుమానాలను వ్యక్తం మవుతున్నాయి. ఆ దిగులుతోనే ఇటీవల రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్లో జరిగిన కంపెనీ స్థాయి కబడ్డీ పోటీల్లో ఉన్నతాధికారులకు పార్టీ ఇచ్చినట్లు కూడా తెలుస్తోంది. పదవి కాలం పొడిగింపునకు పెద్ద బాస్ తన స్థానాన్ని కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు విఫలమేనా అంటూ పలువురు అధికారులు చర్చించుకుంటున్నారు.

## నామినేషన్ కేంద్రాలు తనిఖీ చేసిన ఏసిపి వసుంధర యాదవ్

సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త



సత్తుపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలు కు ఈనెల 17వ తేదీన జరగనున్న సర్పంచ్ వార్డు నెంబర్ల ఎన్నికలకు అభ్యర్థుల నుంచి ఏర్పాటు చేసిన నామినేషన్ల సేకరణ కేంద్రాలను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ గురువారం తనిఖీ చేశారు. సత్తుపల్లి మండలంలోని రుద్రాక్ష పల్లి, బేతపల్లి ,గంగారం, నామినేషన్ల సెంటర్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులకు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని సూచనలను సలహాలను ఆమె వివరించారు. ఏసీపీతోపాటు సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, సెక్టార్ ఎస్ఐ వీరప్రసాద్ ఉన్నారు.




# ఖర్చులన్నీ అభ్యర్థి పేరుతోనే లెక్కల్లోకి వస్తాయి

**జిల్లా వ్యయం అధికారి లావణ్య**

**పట్టుబడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు**

**మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, సీఐ పాటి నాగ బాబు**



మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 04: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేయగల పరిమితులను రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టంగా నిర్ణయించిందని, అభ్యర్థి, పార్టీ లేదా మద్దతుదారులు చేసిన ఖర్చులన్నీ అభ్యర్థి పేరుతోనే లెక్కల్లోకి వస్తాయని జిల్లా వ్యయ అధికారి లావణ్య అన్నారు. ఆమె గురువారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎం పీ డీ వో టీ. శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల వ్యయం అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు ఖర్చులను రిజిస్టర్‌లో నమోదు చేస్తూ, బిల్లులు, రశీదులు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. ఈఎన్నికల ఫలితాలు వచ్చిన 45 రోజుల్లోపే మొత్తం ఖర్చుల ఖాతా సమర్పించాల్సిన బాధ్యత ఉందని, లేకపోతే పదవి కోల్పోవడం, తదుపరి మూడు సంవత్సరాలు పోటీ చేయలేని పరిస్థితులు ఏర్పడవచ్చని తెలిపారు. అనంతరం సహాయ వ్యయ అధికారి అదినారాయణ వ్యయ పర్యవేక్షణ బృందాల పని ఎలా ఉంటుంది, స్క్రూటినీ ఎలా జరుగుతుంది, రికార్డులను ఎలా సిద్ధం చేసుకోవాలో పాల్గొన్నవారికి వివరించారు. ఆ తర్వాత ఎన్నికల వ్యయ నోడల్ అధికారి రాజేశ్వర్ రెడ్డి మండల స్థాయిలో వ్యయ పరిశీలన, బృందాల సమన్వయం, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలపై వివరించారు. అభ్యర్థులు పారదర్శకంగా అన్ని ఖర్చులను నమోదు చేయాలని సూచించారు. మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, సీ ఐ పాటి నాగ బాబులు మాట్లాడుతూ నగదు పంపిణీ, మద్యం, బహుమతులు లేదా ఇతర ప్రలోభాలు పూర్తిగా నిషేధించబడ్డాయని, ఇటువంటి కార్యకలాపాలపై ప్రత్యేక పర్యవేక్షణ జరుగుతుందని పట్టుబడితే వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ రకమైన ఖర్చులన్నీ అభ్యర్థి పేరుతోనే లెక్కల్లోకి తీసుకుంటారని తెలిపారు. మణుగూరు ఎంపీడీవో టీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల పరిపాలన ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి, ఏజెంట్, బాధ్యుడికి అవసరమైన మార్గదర్శకత, సాంకేతిక సహాయం అందించడానికి పూర్తిగా సిద్ధంగా ఉందని, అభ్యర్థులు నియమాలు పాటించి, శాంతియుతంగా, నిష్పక్షపాతంగా ప్రచారం కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలంలోని అన్ని ఆర్వోలు,, ఏపి ఆర్వోలు,, ఎంపీవో, ఎఫ్ ఎస్ టి టీం, పోటీ చేసే అభ్యర్థులు, వారి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలి

**మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్4:



ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలని, ప్రచారాలు ప్రశాంతంగా నిర్వహించు కోవాలని మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మణుగూరు లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు చాలా కీలకమని, ఒక పండుగలా జరగాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు పోలీసు శాఖ ప్రణాళికతో పని చేస్తుందని మణుగూరు డీ ఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవడానికి పోలీసులు పూర్తి రక్షణ కల్పిస్తారని అన్నారు. పంచాయతీ ఎన్నికలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఘర్షణలు, గొడవలు సృష్టించే వారిపై దృష్టిసారించామని అన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎన్నికలకు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తా మని అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ బహుమతులు, మద్యం, డబ్బు, వస్తువులు పంచకుండా నిఘా ఉంచి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మణుగూరు సీఐ పాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్4:



మణుగూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత కె. రోశయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిరాణం మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దోసపాటి నాగేశ్వరరావు, వాసవి క్లబ్స్ ప్రెసిడెంట్ శ్యామ్, ఉన్నత వైభవం ప్రెసిడెంట్ బొగ్గవరపు అంజలి, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బండారు నరసింహారావు, వాసవి క్లబ్స్ జిల్లా ఇన్చార్జి పిఆర్ఓ కడవెండి విశ్వనాథ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం మండల ఇన్చార్జ్ కొత్తగూళ్ల రామచంద్ర రావు, వాసవి క్లబ్స్ జిల్లా సెక్రటరీ శేష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం టౌన్ సెక్రటరీ భాను, సంతోష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన ట్రైబల్ విద్యార్థులు

**-అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి**

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్న మెంట్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు చరణ్, రామ్ తేజ అత్యంత ప్రతిభ కనబర్చి ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి తెలిపారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు గోల్డ్ మెడల్ సాధించినందుకు క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడీ మహేందర్, పీఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## బయ్యారం మండల కేంద్రంలో దొంగలు హల్‌చల్

**మూడు విద్యుత్ మోటార్లు ఎత్తుకెళ్లిన దొంగలు**

బయ్యారం, ప్రభాత వార్త, డిసెంబర్ 4. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న రైతుల వ్యవసాయ విద్యుత్ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు. మండల కేంద్రంలోని స్మశానవాటిక రోడ్డులో దూదిపాల రమాదేవి, కొత్త లక్ష్మణరావు, పరస రవి వ్యవసాయ క్షేత్రాలను దోమకొండ యాదగిరి, కుంసోత్ శ్రీను కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తున్నారు. బుధవారం రాత్రి మూడు 5 హెచ్ పి విద్యుత్ మోటార్లు దొంగలు విద్యుత్ వైర్లను తొలగించి, మోటార్లతో సహా ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు తెలిపారు. గురువారం ఉదయం వారి వ్యవసాయ క్షేత్రాల వద్ద విద్యుత్ మోటార్లు లేకపోవడంతో దొంగలు ఎత్తికెళ్లినట్లు విషయం రైతులు గమనించినట్లు తెలిపారు. దీనిపై గురువారం స్థానిక పోలీస్ స్టేషనులో కౌలు రైతులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు**

మహబూబాబాద్ టౌన్. ప్రభాత వార్త. డిసెంబర్ 4 మండలంలోని ఈదుల పూస పల్లి గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణంలో మహబూబాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎరువుల దుకాణంలో రైతులకు సరఫరా చేస్తున్న ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్, స్టాకు బోర్డు పరిశీలించారు. రైతులకు మండల వ్యవసాయ అధికారి అందజేసిన ఎరువుల కార్డు ద్వారా మాత్రమే మండలంలోని రైతులకు ఎంఆర్పి ధరకు అందించాలని దుకాణం యజమానికి ఆదేశాలు ఇచ్చారు. ఎరువుల అమ్మకంలో తేడాలు రాకుండా చూడాలని నేను చో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



## ఈ నెల 6న రామగుండం ఏరియాలో నిరాహార దీక్ష ను జయప్రదం చేయాలి

**మణుగూరు ఏరియా**

**టీబీజీకే ఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 4:




సింగరేణి మెడికల్ బోర్డ్ తీరును నిరసిస్తూ టి బి జి కె యస్ ఆధ్వర్యంలో ఈ నెల 6న రామగుండం 1 ఏరియా జి యం ఆఫీస్ ముందు తలపెట్టిన ఒక్క రోజు నిరసన దీక్ష కార్యక్రమం ను జయప్రదం చేయాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ లోని టీ బీ జీ కే ఎస్ కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా మెడికల్ బోర్డు సింగరేణి కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6 న రామగుండం 1 ఏరియా జి యం కార్యాలయం. ముందు ఉదయం 8 గంటలకు సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన ఒకరోజు నిరసన దీక్ష కార్యక్రమంలో మణుగూరు ఏరియాలో పని చేసే సింగరేణి కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పిలుపు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ దీక్షలో టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ తో పాటు టి బి జి కె యస్ సెంట్రల్, రాష్ట్ర నాయకత్వం పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, ముకేశ్ కుమార్, దీశెట్టి రమేష్, మురళీ కృష్ణ, జంగం రాజ్ కుమార్, ఇజ్రాయిల్, మస్తాన్, రామావారి, సర్వే నరేష్, ఇమ్రాన్, కటారి ప్రసాద్, వినయ్ కుమార్, సురేష్, కళ్యాణ్ కుమార్, కృష్ణ పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-గోల్డెన్ హావర్ పై అవగాహన**

**-ఇల్లందు డిఎస్పి చంద్రభాను**

ఇల్లందు, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దని, ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ గురైనట్లయితే ఒక గంట లోపల 1930 కి కాల్ చేయడం వలన ఫ్రాడ్ చేసినటువంటి సొమ్ము తిరిగి అందించబడునని, దీనిని గోల్డెన్ అవర్ అంటారని పేర్కొన్నారు. పోలీసులమని ఫోన్ చేసామని, మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుందని, పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని తెలిపిన అటువంటి వాటిని నమ్మవద్దని మీకు అందుబాటులో ఉన్న బ్యాంకుకు వెళ్లాలని తెలిపారు. పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదన్నారు. మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు



చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమోంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని, దానిని ఆసరాగా చేసుకోని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## న్యూ డెమోక్రసీ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 4, ప్రభాత వార్త:



మండలం రొంపేడు గ్రామపంచాయతీ నందు ఎంఎల్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ అజ్మీర శంకర్, అజ్మీర పార్వతిఎంఎల్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు భానోత్ దుగ్యా, బానోత్ పార్వతి, కిరణ్, రాంబాబు బలరాం, విజయ, సుక్కి పార్వతి శారద కిషన్, రాజు, దుగ్యా, బాలరాజు,వీరు, రవి ,రామచందర్ మరియు న్యూ డెమోక్రసీ పార్టీకి చెందిన 50 కుటుంబాలు భారత రాష్ట్ర సమితి పార్టీలోకి చేరి గులాబీ తీర్థాన్ని పుచ్చుకున్నారు..పార్టీలోకి చేరిన వారిని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ గురువరం వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, మారుమూల పల్లెలకు కూడా తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో డిఎంఎఫ్టి నిధుల ద్వారా నియోజకవర్గంలో ప్రతి మారుమూల పల్లె ప్రాంతాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి ఆహ్వానం పలుకుతూ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా అహర్నిశలు కృషి చేయాలని తెలియజేస్తూ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ఇల్లందు మండల ముఖ్య నాయకులు మూడ్ హనుమ,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావ్ సింగ్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు ఇల్లందు మండల నాయకులు రాంబాబు,సోమన్న, గణేషు భార్గవ్, ధనరాజ్, కిరణ్, హరియా, పాల్గొనడం జరిగింది.

## ఈనెల 27న అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చివరి తేదీ

ఇల్లందు, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సర మొదటి సెమిస్టర్, 2వ, 3వ సెమిస్టర్, థర్డ్ ఇయర్ 5వ సెమిస్టర్ పరీక్షలకు ఫీజు చెల్లించడానికి ఈనెల 27న చివరి తేదీ అని కోఆర్డినేటర్ డాక్టర్ బి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పరీక్షల తేదీలు ఫిబ్రవరి 7 నుంచి 28 తేదీ వరకు నిర్వహించినున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ సకాలంలో ఫీజులు చెల్లించి ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.

## బాలాజీ నగర్ సర్పంచ్‌గా నామినేషన్

ఇల్లందు, డిసెంబర్ 4, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పాయం స్వాతి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, బాలాజీ నగర్ ఇంచార్జ్ మడుగు సాంబమూర్తి, మాజీ వైస్ యంపిపి మండల రాము, మండల అధ్యక్షుడు పులి సైదులు, హరిహర క్షేత్రం చైర్మన్ గందె సదానందం, నాయకులు, నాయకులు చిల్లా శ్రీనివాస్, వాసం రాములమ్మ, బాల సత్యనారాయణ, ఎల్లయ్య, బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకులను ఆదుకోండి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను అన్నగా ఆదుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ వై.రాంబాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి డిసెంబర్ 7నాటికి రెండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వవిద్యాలయాలలో చాలీచాలని వేతనాలతో, ఆరు నెలల జీతాలతో పార్ట్ టైం అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం.

## హమ్మయ్య దాహం తీరింది

భగిరథ పైపు లీకేజీతో నీటి గుంతలు

కుక్కలకు దాహార్తి తీర్చుతున్న వైనం

కొత్త రోగాలకు నిలయంగా భగిరథ నీరు

వరంగల్ సిటి డిసెంబర్4 ప్రభాతవార్త



నగర ప్రజలకు మంచినీటి సౌకర్యాలు అందిస్తున్న మిషన్ భగీరథ మంచినీటి పైప్ లైన్ లీకేజీలతో దర్శనం ఇస్తున్నాయి. వీధి కుక్కలకు దాహార్తిని తీర్చే నీటి గుంతలుగా మారాయి. కుక్కలకు, పందులకు ఏ కష్టం లేకుండా హమ్మయ్య ఈ రోజు దాహం తీరిందన్న చందంగా మిషన్ భగిరథ నీటి గుంతలు తయారయ్యాయి. వరంగల్‌ఖమ్మం జాతీయ రహదారి ఖిలా వరంగల్ మండలం హనుమాన్ విగ్రహం వద్ద నెలలు తరబడి మిషన్ భగీరథ మంచినీటి వృధాగ పోతున్నాయి. భగీరథ పైపులు లీకేజీలతో నీటి గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. కుక్కలకు, పందులకు దాహార్తిని తీర్చే కొలను గా మారుతున్నాయని స్థానికులు హేళన చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు నిత్యం దారెంట వెళ్ళుతు చొద్యం చూస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తు న్నారు. కుక్కలు, పందులు నీటిలో నిలబడి త్రాగడం వలన నీటి కలుషితం జరిగే ప్రమాదం ఉందని డివిజన్ వాసులు భయానికి గురు అవుతున్నారు. భగిరథ పైపులు అందిస్తున్న నీటి ద్వారా నగర ప్రజలకు కొత్త రోగాలు తెచ్చి పెట్టే నిలయంగా మారాయని పలువురు బల్దీయా తీరును విమర్శిస్తున్నారు.

## సిఐటియూ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

వరంగల్ సిటి డిసెంబర్4 ప్రభాతవార్త

కార్మిక సమస్యలపై నిరం తరం పోరాటం చేస్తున్న సిఐటియూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మిక యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సింగారపు కృష్ణ పిలుపునిచ్చారు. ఉర్సు,కరీమాబాద్ మున్సిపల్ ఆవరణ లో కార్మికులతో కలిసి ఈ నెల 7నుండి 9వరకు మెదక్ లో జరుగుతున్న తెలంగాణ సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ ఈ మహాసభలకుఅన్నిరంగాల కార్మికులు పెదఎత్తున హాజరై విజయవంతంచేయాలని పిలుపున్చారు.

## మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు

ఇల్లందు, డిసెంబర్ 4, ప్రభాతవార్త:





ఇల్లందు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు, కార్యాలయ సిబ్బందికి హెల్త్ క్యాంప్ ద్వారా వైద్య పరీక్షలను నిర్వహించినట్లు కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. గురువారం ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించి కార్మికుల సిబ్బంది ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. వైద్య పరీక్షల్లో కార్మికుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ఏమైనా ఇబ్బందులు ఉంటే మెరుగైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నిరంతరం మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు నిర్వహించే కార్మికుల సంక్షేమములో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ హెల్త్ క్యాంపులో మేనేజర్ అంకుశావళి, ఆర్ ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

*దమ్మపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దమ్మపేటలో పలు పార్టీలకు చెందిన



దాదాపు 10 కుటుంబాల వారు గురువారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మెచ్చా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలోదమ్మపేటకు చెందిన పలువురు ఉండగా మెచ్చా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఎన్నికల ఇంచార్జి, మాజీ వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, అబ్దుల్‌జిన్నా, గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ శ్రీను, పాకనాటి శ్రీను, లక్ష్మయ్య, రాజు, నర్సింహం, రామభద్రం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై ప్రచారం

*దమ్మపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై



ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో గురువారం మండలంలోని సంస్థ ఆధ్వర్యంలో పలు పాఠశాలలను సందర్శించి బాల్య వివాహాల నిర్మూలించడం కోసం పిల్లల చదువులు, సంరక్షణ, వారి భవిష్యత్, బాలల చట్టాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సంస్థ సిబ్బంది, పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపల్లి సర్పంచ్‌గా జమ్ముల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

*దమ్మపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలోని అల్లిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జమ్ముల రమేష్‌ను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఇరు పార్టీలు, గ్రామ పెద్దలు కలిసి గురువారం ఎన్నుకున్నారు. అల్లిపల్లి పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు అన్ని ఏకగ్రీవాలే కావడం విశేషం. అల్లిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ ఫామ్ రైతు సంఘ రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తమ చతురతతో అల్లిపల్లి గ్రామానికి ఎన్నికలు జరగకుండా ఏకగ్రీవానికి కృషి చేస్తున్నారు. అల్లిపల్లి గ్రామం జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నుకోబడిరది. ఆలపాటి తన సొంత నిధులు, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల నిర్మాణం జరిగింది. గ్రామ పంచాయతీ ఆదాయానికి రోడ్డుకి ఇరువైపులా కొబ్బరి చెట్లు మామిడి చెట్లు నాటి వాటి ఆదాయాన్ని గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తున్నారు. గ్రామస్తులను సమన్వయం చేస్తూ ఆలపాటి గ్రామ అభివృద్ధికి సహాయ సహకారం అందిస్తున్నారు. గ్రామ పంచాయితీ ఏకగ్రీవానికి గ్రామస్తులతో కలిసి కృషిచేసిన ఆలపాటిని మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కెవి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేటలో ఘనంగా కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాజనీతి చాణక్య, ఉమ్మిడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు రోశయ్య చిత్రపటానికి



పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అద్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు, జల్లిపల్లి లోక్ నాద్ గుప్త, చాంబర్ ఆప్ కామర్స్ అద్యక్షులు సంకా ప్రసాదరావు, ఆర్యవైశ్య జిల్లా నాయకులు కొణిజర్ల ఉమా మహేశ్వరావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, వాసవిక్లబ్ అద్యక్షులు సత్యవరపు బాలకృష్ణ, శీమకుర్తి



సుబ్బారావు, చందు, గోపిగారు,వెంకట్రావు, రాజా, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో:

మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య వర్ధంతిని పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగరాజు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ రోశయ్య పాలనలో ఉమ్మడి రాష్ట్రాన్ని ఆర్థిక రంగంలో అందలాన్ని ఎక్కించిన ఘనత ఆయనకే దక్కిందని ఇటువంటి మహనీయులను నిత్యం స్మరించుకోవాలని అన్నారు.

# పుట్‌పాత్‌పై టి త్రాగిన ఎమ్మెల్యే జారె స్థానికులతో మాటామంతి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం పట్టణంలో సాదాసీదాగా పర్యటించి రహదారి పక్కన ఉన్న చిన్న ఫుట్‌పాత్ టీ స్టాల్ వద్ద ఆగి టి తాగారు. టీ తయారు చేస్తున్న యజమానిని దగ్గరకు వెళ్లి పలకరించి, “ఒక కప్పు మీ టీ ఇవ్వండి అన్నా” అని చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎమ్మెల్యే సహజంగా పక్కనే ఉన్న ప్లాస్టిక్ కుర్చీలో కూర్చుని టీ తాగుతుండగా, అక్కడ ఉన్న పాదచారులు, చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు ఆయన చుట్టూ చేరారు. ఎమ్మెల్యే టీ తాగుతూ స్టాల్ యజమాని సమస్యలు, ఆదాయం, రోజువారీ కష్టాల గురించి విచారించారు. అనంతరం తోపుడు బండ్లపై ఆకుకూరలు, కూరగాయలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న మహిళలు, వృద్ధులను ప్రత్యేకంగా పలకరించారు. ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల దుస్థితిని పరిశీలించారు. పాత వీధుల్లో నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి సీఐ నాగరాజు

*దమ్మపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :*

ఎన్నికలు ప్రశాంత వాతావరణములో జరగాలని సిఐ నాగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని పట్వారి గూడెం, బాలరాజు గూడెం, దమ్మపేట గ్రామపంచాయతీలలో స్థానిక ఎన్నికలకు సంబంధించి నియమావళిని పార్టీ నాయకులను సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా అధికారులకు సహకరించాలన్నారు. అలాగే ఓటింగ్ సమయంలో పోలింగ్ సెంటర్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో



ఎన్నికలు జరుపుకోవాలని తెలిపారు.దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి సీఐ నాగరాజు దమ్మపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :ఎన్నికలు ప్రశాంత వాతావరణములో జరగాలని సిఐ నాగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని పట్వారి గూడెం, బాలరాజు గూడెం, దమ్మపేట గ్రామపంచాయతీలలో స్థానిక ఎన్నికలకు సంబంధించి నియమావళిని పార్టీ నాయకులను సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా అధికారులకు సహకరించాలన్నారు. అలాగే ఓటింగ్ సమయంలో పోలింగ్ సెంటర్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని తెలిపారు.దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

*దమ్మపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :*

ఇన్ సర్విస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మహాయంపు ఇవ్వాలని పిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సెంట్ మేరీ స్కూల్ ఆవరణలో నిర్వహించిన టిఎస్ యుటిఎఫ్ 12 మహాసభలో జిల్లా కార్యదర్శి రమేష్, ఎన్నికల అధికారి కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను రాబట్టుకోవడానికి ఉద్యమ బాట ఏకైక మార్గమని అన్నారు. రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ సకాలంలో రాక చనిపోతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఐటీడీఏలో పండిట్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి ప్రమోషన్ ఇవ్వాలని ఇంతకాలం వారికి ప్రమోషన్ ఇవ్వకుండా జాప్యం చేయడానికి టీఎస్ యుటిఎఫ్ వ్యతిరేకిస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డి. ఏ. లు వెంటనే అమలు చేయటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆర్ .రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా టీ. మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఆర్. ప్రసాద్, బి .చావాలి, ఆర్థిక కార్యదర్శిగా వినోద్ కుమార్, కార్యదర్శులుగా వి. సత్యనారాయణ, సాయిబాబు, రమాదేవి, లక్ష్మయ్య, వీరస్వామి, వెంకటేశ్వరరావు, రాము, సౌజన్య ఎందుకయ్యారు.



## గెస్ట్ హౌస్ నిర్మాణ స్థలం పరిశీలన



ఏన్కూరు,డిసెంబర్ 04, ప్రభాత వార్త

:మండల కేంద్రమైన ఏనుకూరులో డబుల్ సూట్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి స్థలం పరిశీలన ఎంతవరకు వచ్చిందని..వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలో తు రాందాస్ నాయక్ ఆరా తీశారు. నవంబర్ 24వ తేదీన మండల కేంద్రమై న ఏన్కూరులోని వ్యవసాయం మార్కెట్ నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంనకు వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ వచ్చిన అప్పుడు మండల కేంద్రంలో డబుల్ సూట్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి ఎకరం స్థ లం సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించిన సంగతి తెలిసిం దే. ఎప్పుడైనా మండల పర్యటనకు వచ్చినప్పుడల్లా ఎమ్మెల్యే మాలోతురాం దాసు నాయక్ కొంత సమయం వరకు నాయకులు..కార్యకర్తలు..ప్రజలు ల తో మాట్లాడడానికి..గెస్ట్ హౌస్ నిర్మాణం అనేది ఏంతో అవసరం అని స్థానికు ల నుండి కూడా విన్నతులు రావడంతో..వైరా నియోజకవర్గ కేంద్రంతోపాటు.. ఏన్కూరు మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నా యక్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో స్థల సేకరణ అనేది ప్రధాన అంశంగా ముడిపడి ఉంది.రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి..ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే..గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని ధులు సమకూర్చే అందుకు సుముఖంగా ఉన్నారు. గెస్ట్ హౌస్ నిర్మాణంతో.. స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవించుకునేందుకు ఒక వేదికగా నిలుస్తుందని ఆ దిశగా గెస్ట్ హౌస్ నిర్మాణం జరిపేందుకు రెవెన్యూ అధికారు లు త్వరితగతిన స్థల సేకరణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## లెక్క దాటితే వేటే..
## ఖర్చులు లెక్క..చూపాలి పక్కా!!
## అభ్యర్థుల ప్రచార వ్యయంపై నిఘా.

.ఏన్కూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ ఎన్నికలలో..సర్పంచ్..వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చే స్తున్న అభ్యర్థులు తమ ప్రచారం కోసం చేస్తున్న ఖర్చుల లెక్కలు పక్కాగా ఉండాలి..లేకుంటే చిక్కులు తప్పవని అధికారులు అంటున్నారు.స్థానిక సం స్థల ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి ప్రచారానికి సంబంధించిన లెక్కలు.. ఎన్నికల అధికారులకు సమర్పించాలి.సర్పంచ్..వార్డు సభ్యులుగా బరిలో ని లిచే వారు ప్రత్యేక బ్యాంకు ఖాతా ద్వారా ఖర్చులు వెచ్చించాలి.ఖాతా నెంబ ర్.. నామ పత్రాలు దాఖలు చేసే సమయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కా ర్యాలయంలో అందించాలి.ఆర్వో అందజేసే ప్రచార వ్యయ పుస్తకాలలో ఖ ర్చుల వివరాలు నమోదు చేయించాలి.పోలింగ్ ముగిసే వరకు అధికారులు.. అభ్యర్థుల వ్యయ్యాన్ని మూడు విడతలుగా తనిఖీ చేస్తారు.పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం... బరిలో నిలిచిన వారు ప్రచారం చేయడానికి కేవలం ఆరు రోజుల సమయమే ఉంటుంది. ఎన్నికల నిబంధనల ప్రకారం 2011 జనాభా లెక్కల ఆధారంగా.. 5000 వేల జనాభా దాటిన గ్రామపంచాయతీలలో సర్పంచ్ గా పోటీ చేసే అ భ్యర్థి రూ.2.50 లక్షలు..వార్డు సభ్యులు రూ.50 వేలకు మించి ఖర్చు చేయ కూడదు.5000 వేల లోపు జనాభా ఉన్న..గ్రామపంచాయతీలలో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి ప్రచార వ్యయం రూ.1.50 లక్షలు..వార్డు సభ్యులు రూ.30 వేలకు మించి ఖర్చు చేయకూడదు.ప్రచార వ్యయంపై నిఘా.. ఎన్నికల వ్యయ పరిశీలకులుగా పోటీ చేసే అభ్యర్థుల వ్యయంపై దృష్టి సారి స్తారు.మండలానికి నాలుగైదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.బృంద సభ్యులు గ్రామాలలో పర్యటిస్తూ ప్రచార తీరును పరిశీలిస్తారు.అభ్యర్థుల వెంట తిరిగి జనం..వారి భోజనం..అల్పాహారం..ప్రచార కరపత్రాలు..వాహ నాల ఖర్చులు అంచనావేసి సంబంధిత అధికారులకు సమర్పిస్తారు.లెక్కకు మించితే వేటే..ఎన్నికల సంఘం ఖరారు చేసిన వ్యయ పరిమితులకు లోబడి ఖర్చు చేయా ల్సి ఉంటుంది.ఫలితాలు వచ్చిన 45 రోజుల్లోగా ఖర్చులు వివరాలు అధికా రులకు సమర్పించాలి.వ్యయ పరిమితి మించిన..లెక్కలు చూపించకపోయి నా వారిపై మూడేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయకుండా నిషేధం కూడా విధి స్తారు.

## ఘనంగా కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు



వైరా టౌన్ డిసెంబర్ 4 (ప్రభాతవార్త)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాలుగవ వర్ధంతి వేడుకలను స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు గురువారం ఆర్యవైశ్య లు నిర్వహించారు ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూకొణిజేటి రోశయ్య అజాతశత్రువు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డ్ సృష్టించారని మాజీ ముఖ్యమంత్రిగా తమిళనాడు కర్ణాటక గవర్నర్లుగా మెప్పించి మన్ననలు పొందారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కొణిజేటి రోశయ్య విగ్రహం హైదరాబాదులో నెలకొల్పుతున్నట్లు తెలపటం అభినందనీయమని వారు అన్నారు అదేవిధంగా వైరాలో కొణిజేటి రోశయ్య విగ్రహం ఏర్పాటుకు కమిటీని వేస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య కళ్యాణమండపం ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు ఆర్యవైశ్య మహిళా సంఘం పట్టణఅధ్యక్షురాలు బొగ్గవరపు సునీత ఆర్యవైశ్య జిల్లా నాయకులు నూకల ప్రసాదరావు మిట్టపల్లి సత్యంబాబు గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి వెంకటరమణ కొల్లా రాంబాబు లగడపాటి ప్రసాద్ రావు ఆర్యవైశ్య పట్టణ మహిళా సభ్యులు కొదుమూరి భాగ్యలక్ష్మి మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి మంజుల అను మోలు కుమారి మిట్టపల్లి పద్మజ రాయలరోజా కొనతం గీత మిట్టపల్లి లక్ష్మీ నందిగామ సుజాత అను మోలు కమల నాళ్ల నాగమల్లేశ్వరి తదితరులు ఘనంగా నివాళులర్పించారు

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఏ సి ఎల్ బి శ్రీజ

కారేపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త



సింగరేణి మండలంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను గురువారం ఖమ్మం అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ గురువారం పరిశీలించారు. కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని ఆమె సమీక్షించారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారు లతో నామినేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అని అడిగి తెలుసుకొని వారికి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నడుచుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఆయా కేంద్రాల సమాచారాన్ని అధికారులకు తెలియ పరచాలని కోరారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేందుకు అవసరమైన సూచనలు అధికారులు సంబంధిత సిబ్బందికి అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మాలదారుల ఇరుముడి వేడు క

కారేపల్లి,డిసెంబర్ 4: ప్రభాతవార్త



సింగరేణిమండల కేంద్రంలో గల గంగమ్మ గుడి సమీపంలో గల కారేపల్లి అయ్యప్ప బృందం పీఠం వద్ద అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.గురు స్వాములు అయ్యప్ప మాల దారులతో స్వామికి ప్రత్యేక పూజలు చేయించిన తర్వాత ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప మాల ధారణ స్వాములతో పాటు భక్తులు కూడా చేసిన భజనలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. అయ్యప్ప మాలధారణ స్వాముల కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, శ్రేయోభిలాషులతో ఆ ప్రాంతమంతా సందడి నెలకొని, పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.అనంతరం స్వాముల కుటుంబీకులు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు దాతలను అయ్యప్ప స్వాములు సత్కరించారు.




## ఘనంగా దత్త జయంతి వేడుకలు



వైరా టౌన్ డిసెంబర్ 4 (ప్రభాతవాంర్త)

వైరా శిరిడి సాయిబాబా మందిరంలో దత్తాత్రేయ జయంతిని అత్యంతఘనంగా నిర్వహించారు. షిరిడి సాయిబాబా మందిరంలో దత్తాత్రేయ స్వామికి పాలాభిషేకం భక్తులచే నిర్వహించారు అనంతరం ఆలయ పూజారి దత్త జయంతి విశిష్టతను భక్తులకు వివరించారు దత్తాత్రేయ జన్మదిన మార్గశిర పౌర్ణమి రోజున దత్త జయంతిగా జరుపుకుంటారని ఇది పవిత్రమైన రోజుగా పరిగణించబడుతుంది అని" అత్రి మహాముని మహా ప్రతివత అనసూయ సంతానమే దత్తాత్రేయుడని ఈయన త్రిమూర్తులు అంటే బ్రహ్మ విష్ణు పరమేశ్వర అంశములతో జన్మించిన అవతార మూర్తి దత్తాత్రేయుడని విష్ణు అంశంతో చంద్రుడు బొమ్మ దత్తాత్రేయుడని విష్ణు అంశంతో "చంద్రుడు బ్రహ్మ అంశతో దుర్వాసుడు శివుని అంశతో జన్మించారని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయిబాబా మందిరంలో దత్తాత్రేయుల స్వామివారికి షోడశోపచారాలతో పూజలు నిర్వహించారు మందిరంలో దత్త చరిత్ర గురు చరిత్ర అవదాత గీత శ్రీ పాద వల్లభ చరిత్ర ఖ్రీశ్రీ షిరిడి సాయిబాబా చరిత్ర శ్రీ దత్త దర్శన వంటి వి పారాయణం చేశారు. అనంతరం శ్రీ శివ సాయి వాసవి మహిళా భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించిన భక్తులకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.దత్త జయంతి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో మందిరంలో పాల్గొన్నారు

## నారపనేనిపల్లి కాంగ్రెస్ సర్పంచ్ గా శీలం చంద్రశేఖర్ రెడ్డి

వైరా రూరల్ డిసెంబర్ 4 (ప్రభాత వార్త )



వైరా మండలం లోని నారపనేని పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్కు చెందిన శీలం చంద్రశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే గ్రామంలోని ఎనిమిది వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నేతృత్వంలో అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఏకగ్రీవానికి సహకరించిన రాజకీయ నాయకులకు గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు నారపునేనిపల్లి వార్డు సభ్యులుగా గుడి ద కోటేశ్వరి తడికమళ్ళ మాధవి మాడపాటి చంద్రయ్య శీలం విజయ కుమారి మడుపల్లి వెంకటేశ్వర్లు కనకపుడి ప్రసాద్ శీలం వెంకన్న షెకుల శాంతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## సర్పంచి పదవికి అభ్యర్థులు పోటాపోటీ

వైరా రూరల్ డిసెంబర్ 4 (ప్రభాతవార్త,)

వైరా మండలంలో ఈ నెల 11 జరగనున్న 18 గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు 50 మంది 156 వార్డులకు 360 మంది బరిలో నిలిచారు బుధవారం నామినేషన్ల అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను బుధవారం రాత్రి అధికారులు ప్రకటించారు మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా స్నానాల లక్ష్మీపురం లో నూతి వెంకటేశ్వరరావు పుణ్య పురంలో ఎంగల మరియమ్మ నారపనేనిపల్లిలో సీను చంద్రశేఖర్ రెడ్డి గోవిందాపురంలో రంగశెట్టి కళావతి సర్పంచి పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు 200 వార్డులకు గాను 44 వార్డులు ఏకగ్రీవమయ్యాయి మిగిలిన 18 పంచాయతీ సర్పంచ్ పదవులకు 50 మంది 156 వార్డులకు 360 మంది పోటీలో ఉన్నారు

# భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్లు వేసిన కాంగ్రెస్ అభ్యర్థులు....

***సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త***

స్థానిక సంస్థల మూడవ దశ ఎన్నికల నామినేషన్ల ఘట్టం రెండో రోజైన గురువారం సత్తుపల్లి మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులు ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం భారీ ర్యాలీగా వచ్చి వారికి కేటాయించిన నామినేషన్ల సెక్టార్లలో నామినేషన్లదాఖలు చేయటం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థులుగా ఎంపికైన వారు వారికి కేటాయించిన నామినేషన్ల సెక్టార్లలో గురువారం అంగరంగ వైభవంగా కాంగ్రెస్ జిందాబాద్, రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జేజేలు కొట్టుకుంటా భారీ ర్యాలీగా కేంద్రాల వద్దకు వచ్చి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోని కిష్టారం గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు తో పాటు వార్డు సభ్యులు,గ్రామంలో భారీ ర్యాలీగా వచ్చితమ నామినేషన్లు రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అలాగే రేజర్ల గ్రామపంచాయతీ కి అధికార పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా భీమిరెడ్డి. అరుణ, వార్డు సభ్యులు,



తమఅనుచరులతో భారీర్యాలీగా వచ్చికొత్తూరు రైతు వేదికలో ఏర్పాటుచేసిన సెక్టార్ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అదేవిధంగా మండలంలోని తుంబూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అధికార పార్టీ ఎంపిక చేసిన చీకటి చిట్టి రావు , వార్డు సభ్యులు,రాష్ట్ర కాంగ్రెస్



నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, ఆ పార్టీ కార్యకర్తల నాయకులతో భారీ ర్యాలీగా వచ్చిహైస్కూల్లోఏర్పాటుచేసిన సెక్టార్ కేంద్రంలో చీకటి చిట్టి రావు నామినేషన్ దాఖలు చేయటం జరిగింది. మండలంలో రేగళ్లపాడు గ్రామపంచాయతీని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థి మెచ్చు దేవరాజ్ కు మద్దతు ఇవ్వడంతో రుద్రాక్ష పల్లి సెక్టార్ కేంద్రంలో వారి పార్టీ నాయకులతో కలిసి దేవరాజ్







నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఇంకా మిగిలిన గ్రామపంచాయతీలో నామినేషన్లు దాఖలు చేయకుండా ఉన్న అభ్యర్థులుమిగిలిన గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, నామినేషన్ల ముగింపు రోజైన శుక్రవారం అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

# సత్తుపల్లిలో రెండో రోజు సర్పంచ్ కి 39, వార్డులకి 205నామినేషన్లు....

***సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త***

సత్తుపల్లి మండలంలో మూడవ దశ ఈనెల 17వ తేదీ జరగనున్న సర్పంచ్ వార్డు నెంబర్ల ఎన్నికల గాను రెండో రోజైన గురువారం సర్పంచ్ వార్డు అభ్యర్థుల నుండి నామినేషన్లు ఎన్నికల అధికారులు స్వీకరించినట్లు పంచాయతీల వారీగా ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, మండల పరిషత్ అధికారి జ్యోత్స్నా దేవి గురువారం పత్రికలకు విడుదల చేశారు. మండలంలో అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన ఏడు క్లస్టర్ కేంద్రాల నుంచి సర్పంచ్ అభ్యర్థుల నుంచి 39 మంది, వార్డు నెంబర్లు నుంచి 205 మంది తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు సిహెచ్ నాగేశ్వరరావు, జోష్నాదేవితెలిపారు. పంచాయతీలు వారీగా దాఖలైన నామినేషన్లు బేతపల్లి పంచాయతీకి సర్పంచి కి ఇద్దరు, వార్డుకి ఇద్దరు నామినేషన్లు వేశారు, చెరుకుపల్లి పంచాయతీకి ఐదుగురువార్డు సభ్యులు, బొగ్గపాడు పంచాయతీ సర్పంచ్ కి రెండు నామినేషన్లు, వార్డులకి 17 నామినేషన్లు, గంగారం పంచాయతీకి సర్పంచ్కు ఒక నామినేషన్ వార్డులకి మూడు నామినేషన్లు, గౌరు గూడెం సర్పంచ్ కి నాలుగు నామినేషన్లు ,వార్డులకి 20 నామినేషన్లు, కాకర్ల పెల్లి సర్పంచ్కి మూడు నామినేషన్లు, వార్డులకి 10 నామినేషన్లు, కిష్టాపురం సర్పంచ్ కి రెండు నామినేషన్లు, కిష్టారం సర్పంచ్ కి మూడు నామినేషన్లు ,వార్డులకి 21 నామినేషన్లు, కొత్తూరు సర్పంచ్కిమూడునామినేషన్లు, వార్డులకి 13 నామినేషన్లు, నారాయణపురం వార్డులకి ఏడు నామినేషన్లు, రామ గోవిందాపురం సర్పంచ్ కు ఒక నామినేషన్, రామనగరం సర్పంచ్కు ఒక నామినేషన్ వార్డుకు రెండు నామినేషన్లు, రేగళ్లపాడు సర్పంచ్కు రెండు నామినేషన్లు, వార్డులకి 10 నామినేషన్లు, రేజర్ల సర్పంచ్కు ఐదు నామినేషన్లు, వార్డులకి 22



నామినేషన్లు,రుద్రాక్ష పల్లి సర్పంచ్ కి నాలుగు నామినేషన్లు ,వార్డులకి 24 నామినేషన్లు, సదాశివుని పాలెం సర్పంచ్కి 10 నామినేషన్లు, వార్డులకు10 నామినేషన్లు, సిద్ధారం సర్పంచ్ కు రెండు నామినేషన్లు, వార్డులకు 11 నామినేషన్లు, తాళ్లమడ సర్పంచ్కు ఒక నామినేషన్ ,వార్డులకు ఎనిమిది నామినేషన్లు, తుంబూరు సర్పంచ్ కు రెండు నామినేషన్లు , వార్డులకు 18 నామినేషన్లు, యాతాలకుంటకు వార్డులకుమూడు నామినేషన్ చొప్పున అభ్యర్థులు దాఖలు చేసినట్లు వారు తెలిపారు.




# వేంసూర్ మండలంలో రెండవ రోజు సర్పంచ్ లకు 29,వార్డులకు116 నామినేషన్లు...

## నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన ఎంపీడీఓ కావ్య...

***వేంసూర్,డిసెంబర్ 4,ప్రభాతవార్త.***

గ్రామ పంచాయతీ సర్పంచి ఎన్నికల మూడో దశ నామినేషన్ల స్వీకరణ రెండవ రోజు అయిన గురువారం వేంసూర్ మండలంలో 26 గ్రామపంచాయతీలో కేజీ మల్లెల క్లస్టర్ నుండి సర్పంచ్ నామినేషన్లు 2,వార్డు మెంబర్ల నామినేషన్లు 6,అడసర్లపాడు క్లస్టర్ నుండి సర్పంచ్ నామినేషన్లు 4, వార్డ్ మెంబర్ నామినేషన్లు 14 ,వేంసూర్ క్లస్టర్ నుండి



సర్పంచ్ నామినేషన్లు 5,వార్డ్ మెంబర్ నామినేషన్లు 22.మర్లపాడు క్లస్టర్ నుండి సర్పంచ్ నామినేషన్లు 2 వార్డ్ మెంబర్ నామినేషన్లు 2.ఎర్రగుంటపాడు క్లస్టర్ నుండి సర్పంచ్ నామినేషన్లు 2 వార్డ్ మెంబర్ నామినేషన్లు 12.కందుకూరు క్లస్టర్ నుండి సర్పంచ్ నామినేషన్లు 4, వార్డ్ మెంబర్ నామినేషన్లు 17.వెంకటాపురం క్లస్టర్ నుండి సర్పంచ్ నామినేషన్ 1,వార్డ్ మెంబర్ నామినేషన్లు 7.మద్దులగూడెం క్లస్టర్ నుండి సర్పంచ్ నామినేషన్లు 9,వార్డ్ మెంబర్ నామినేషన్లు 30 దాకలయ్యాయి.29 సర్పంచ్ నామినేషన్లు 116 వార్డ్ మెంబర్ కొరకు నామినేషన్లు వచ్చాయి,మొత్తంగా రెండు రోజుల్లో 41 సర్పంచ్ నామినేషన్లు 148 వార్డు మెంబర్ల నామినేషన్లు దాఖలయ్యాయి.నామినేషన్ సెంటర్లను ఎంపీడీవో కావ్య పరిశీలించి అధికారులకు తగు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో,ఎంపీఓ రంజిత్ కుమార్,ఎన్నికల అధికారులు పంచాయతీ సెక్రటరీలు పరిశీలించారు.

# సత్తుపల్లిలో అధికార కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ బెడద...

## ఆరుపంచాయతీల్లో నామినేషన్లు వేసిన రెబల్స్....

***సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త***

సత్తుపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల మూడో దశ పోలింగ్ 17వ తేదీ జరగనుండటంతో నామినేషన్లు స్వీకరించటానికి రెండో రోజైన గురువారం పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పండగ వాతావరణంలా నెలకొంది. మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీ కి రెబల్స్ బెడద తీవ్రంగా నెలకొంది. మండలంలో గంగారం ,కాకర్లపల్లి, తుంబూరు, సదా శివునిపాలెం ,బేతుపల్లి, కిష్టారం, తదితర గ్రామపంచాయతీ లలో రెబల్స్ సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయడంతో అధికార పార్టీ నాయకులకు తలనొప్పిగా తయారైంది. కొన్ని పంచాయతీల్లో ఈ రెబల్స్ అభ్యర్థులకు బిఆర్ఎస్ టిడిపి సీపీఐ సీపీఎం పార్టీలు మద్దతు ఇస్తామనిఉసిగొలిపినామినేషన్ లు ఏపించడంలోనిమగ్నం అయ్యారని ప్రచారం జరుగుతుంది. తాము ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నామని తమకే టికెట్ ఇవ్వాలని ఇవ్వకపోతేరెబెల్ అభ్యర్థులుగా రంగంలో నిలబడతామని ఇప్పటికే ఈ పంచాయతీల్లో నామినేషన్ లో దాఖలు చేశారు. కాకర్లపల్లి గ్రామపంచాయతీలో పొదిలి మారిష్ సర్పంచ్ అభ్యర్థిగా, కిష్టారం గ్రామపంచాయతీలో సర్పంచ్ గా రావి నాగేశ్వరరావు, గంగారం పంచాయతీలో పామర్తి భ్రమరాంబ, తుంబూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా కుసం పూడి వీరబాబు, బేతుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) సదా శివునిపాలెం సర్పంచ్ అభ్యర్థిగా బంక సునీత లు తమ అనుచరులతోగురువారం నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ల ఇతర్రా గడువు ఈనెల తొమ్మిదో తేదీ వరకు ఉండటంతో రెబల్స్ నామినేషన్లు వేసిన అభ్యర్థులను కాంగ్రెస్ మండల స్థాయి అధిష్టానం జోక్యం చేసుకొని భూజ్జగింపు చర్యలు చేపట్టకపోతే ఇటు కార్యకర్తలు అటు ప్రజల్లో ఈ రెబల్స్ ప్రభావం తీవ్రంగా ఉండి గ్రామాల్లో ఉత్కంఠ పరిస్థితి నెల కో నీ ఉంటుందని పలువురువ్యాఖ్యానిస్తున్నారు.

## బెదిరించారా, ప్రలోభాలకు గురి చేశారా...!

### ఏకగ్రీవాల పై ఎన్నికల సంఘం ఆరా....

### క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించిన అధికారులు

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):*
గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవమైన పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పై ఎన్నికల సంఘం ఆరా తీసింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ ఎన్నిక విషయమై క్షేత్ర స్థాయి లో విచారణ నిర్వహించారు.



వివరాలు సేకరించారు. మండలం లోని ఆచార్లగూడెం గ్రామ పంచాయతీలో సర్పంచ్, 8 వార్డులు ఏకగ్రీవం కావటం పై ఆచర్లగూడెం పంచాయతీ కార్యాలయంలో ఓటర్లతో ప్రత్యేక సమావేశాను నిర్వహించారు. ఏకగ్రీవం కావటానికి ఎవరైనా ఓటర్లను బెదిరించారా, లేక ప్రలోభాలకు గురి చేశారా, భయభ్రాంతులకుగురి చేశారా తదితర విషయాలను ఓటర్లను అడిగి వివరాలు సేకరించారు. అదే విధంగా బోదులబండ, కోరట్లగూడెం, కొంగర, ఆజయ్ తండా, కట్టుకాచారం, అనాసాగారం, సదాశివాపురం గ్రామాలలో మొత్తం 27 పంచాయతీ వార్డు సభ్యులు ఏకగ్రీవం కావటంతో ఆయా గ్రామాలలో విచారణ చేపట్టారు. ఓటర్ల వివరాలు, అభిప్రాయాలను పంచనామా చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూధన్ రావు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జీపీవో లు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు మేనిఫెస్టోను ప్రజలతో పంచుకోండి..

### గ్రామాభివృద్ధిలో తన వంతుగా భాగస్వామ్యం అవుతా..

### సాఫ్ట్ వేర్ ఇంజనీర్, బీపీసీటీ ఛైర్మన్ వాసంశెట్టి పూర్ణచందర రావు వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):*
అమ్మగూడెం గ్రామ పంచాయతీలో పోటీ చేసే అభ్యర్థులు వారి మేనిఫెస్టోను ప్రజలతో పంచుకోవాలని ఆ గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్, బీపీసీటీ ఛైర్మన్ వాసంశెట్టి పూర్ణచందరరావు వెల్లడించారు. గురువారం అమ్మగూడెం గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గత 40 ఏళ్లుగా అమ్మగూడెం గ్రామం అనుకున్నంత అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కనుక ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు గ్రామానికి అభివృద్ధి చేసేందుకు వచ్చే 5 ఏళ్లలో చేసే పనులను మేనిఫెస్టో ద్వారా ఓటరు లకు తెలియజేయాలని ఆయన చెప్పారు. గ్రామంలో ఆలయం నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని, అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణం పూర్తి కావటానికి అవసరమైన సహకారం అందించాలన్నారు. వీరన్నస్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని కోరారు. ఫ్యాక్టరీ వద్ద అయ్యప్ప ఆలయం నిర్మాణం చేపట్టాలి, ఫ్యాక్టరీ నుంచి వస్తున్న కాలుష్యంను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి, ఫ్యాక్టరీ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. నిజమైన అభివృద్ధి కావాలంటే స్పష్టమైన విజన్, బలమైన ప్రణాళికలు, ప్రజా సమస్యలపై నిజమైన స్పందన అవసరం అన్నారు. ఇరువురు అభ్యర్థులు మేనిఫెస్టోను ఓటర్లకు వివరించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి లో తాను శక్తి వంచన లేకుండా తన వంతుగా సహాయం చేస్తానని ఆయన తెలిపారు.



## ఏకగ్రీవాలపై ఎన్నికల సంఘం ఆరా..

### క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించిన అధికారులు

*కూసుమంచి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :*
గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవమైన పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులపై ఎన్నికల సంఘం ఆరా తీసింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం కూసుమంచి మండల తహశీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికైన లాల్ సింగ్ తండా గ్రామ



పంచాయతీ ఎన్నిక విషయమై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. వివరాలు సేకరించారు. మండలంలోని లాల్ సింగ్ తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డులు ఏకగ్రీవం కావటంపై గ్రామంలో ఓటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏకగ్రీవం కావటానికి ఎవరైనా ఓటర్లను బెదిరించారా..? లేక ప్రలోభాలకు గురి చేశారా..? భయభ్రాంతులకు గురి చేశారా..? తదితర విషయాలను ఓటర్లను అడిగి వివరాలు సేకరించారు. అదే విధంగా పలు గ్రామాలలో మొత్తం 37 పంచాయతీ వార్డు సభ్యులు ఏకగ్రీవం కావటంతో ఆయా గ్రామాలలో విచారణ చేపట్టారు. ఓటర్ల వివరాలు, అభిప్రాయాలను పంచనామా చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు రాము, జ్యోతి, జీపీవో ఉపేందర్ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జీపీవోలు, పాల్గొన్నారు.

## విధినిర్వహణలో అలసత్వం ఉండొద్దు..

### కూసుమంచి ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్

*కూసుమంచి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :*
ఎన్నికల విధినిర్వహణలో ప్రిసైడింగ్ అధికారి (పీవో)దే కీలక బాధ్యత అని ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ అన్నారు. గురువారం



కూసుమంచి మండలకేంద్రంలోని రైతువేదికలో పీవోలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ట్రెనింగ్ సెషన్ సద్వినియోగం చేసుకుని ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉన్నా ఈ శిక్షణ నుంచి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో పీవోల పాత్ర అత్యంత కీలకమని, ఎంతో బాధ్యతగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గతంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు అనివార్య కారణాలవల్ల హాజరు కాలేని వారికి ఇది సదవాకాశం అన్నారు. అత్యంత జాగ్రత్తగా ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకుని మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఎంఈవో రాయల వీరస్వామి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కందాల

*కూసుమంచి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలం జక్కేపల్లి సీనియర్ నాయకుడు, సొసైటీ ఛైర్మన్ నలబోలు చంద్రారెడ్డి తండ్రి భిక్షారెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. గురువారం దశదిన కర్మ సందర్భంగా పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై చంద్రారెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా కందాళ భిక్షారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని కోరారు. ఇలాంటి సందర్భాలలోనే గుండెనిబ్బరం చేసుకుని ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట మండల బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## దేవాలయం మాజీ ఛైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు కాంగ్రెస్ లో చేరిక

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :*
నేలకొండపల్లి లోని శ్రీరాజగోపాలస్వామి దేవాలయం మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు కూరాకుల నాగేశ్వరరావు గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేలకొండపల్లిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కూరాకుల



నాగేశ్వరావు తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూరాకుల నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. నేలకొండపలి మేజర్ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉన్నత విద్యావంతురాలు పుసుపులేటి శ్రీలత ద్వారా మేజర్ పంచాయతీ అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆకాంక్షి ంచారు. కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, వాక శ్రీనాథ్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షాల ఐక్యత చాటిద్దాం: ప్రభాకర్

*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):*
వామపక్ష ఐక్యత కోసం స్థానిక ఎన్నికల్లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పారదర్శకంగా పొత్తు ధర్మం పాటించి కమ్యూనిష్టుల ఐక్యతను చాటుదామని సిపిఐఎంఎల్ మాస్కలైన్, సిపిఎం జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, గోకినేపల్లి ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నందిపాడు, కుదుములపాడు గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు నాయకులు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుడితి చిరంజీవి, సోడెం ప్రసాద్, ప్రజాపంథా నాయకులు వాసం బుచ్చిరాజు, సీతారాములు తదిరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ అధికారులతో సిపి సునీల్ దత్



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ స్టేషన్ సెక్టర్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా.. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అన్నారు. మద్యం విక్రయాలు జరిపే బెల్ట్ షాపులను కట్టడి చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా !! ఆర్డర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.



## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీలో ఎన్నికల నామినేషన్ నిర్వహణ ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ఏ విధంగా జరుగుతుందో ఆయన పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ విషయంలో ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నామినేషన్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ వివరాలు ఏరోజుకారోజు మండల కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి తప్పని సరిగా పాటించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నామినేషన్ లో వేసే సమయంలో పాటించి నియమాలు గురించి వివరించారు. జిల్లా కలెక్టరు వెంట ఎంపీడీవో, ఎంపీఓ, ఆఫీస్ సూపరెండెంట్ , కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గము

## ఈనెల 21న జరిగే జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్



కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో ఈనెల 21వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షి దారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన, కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## గ్రామపంచాయతీ ఎలక్షన్ ఎలాంటి అవంతరాలు లేకుండా జరగాలి

### అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 4(ప్రభాతవార్త)

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డీసీపీ లా !! అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పురస్కరించుకొని ఖమ్మం డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలంలో ఎన్నికలకు నామినేషన్ వేసిన సర్పంచులు, వార్డ్ సభ్యుల అభ్యర్థులతో గణేష్ గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికలను నిస్పాక్షి కంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతని అన్నారు. ఈకార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, రఘునాధపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

## పాలియేటివ్ కేర్ సెంటర్ ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ డాక్టర్. రామారావు

ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 4(ప్రభాతవార్త)



గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని పాలియేటివ్ కేర్ సెంటర్ (ఉపశమన సంరక్షణ కేంద్రం ) ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలియేటివ్ కేర్ లో ఇన్ పేషెంట్లుగా వున్న వారితో మాట్లాడి అందుతున్న సేవలు, సిబ్బంది ప్రవర్తనల గురించి తెలుసుకున్నారు. వైద్య సేవలు, శారీరక ఉపశమనతో పాటు మానసిక ప్రశాంతతను అందించడం కోసమే ఈ కేంద్రాల అవసరత వుందని తెలిపారు. డా. రిషిత, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ రత్నం, ఫార్మసి ఆఫీసర్ మన్మధరావు, కౌన్సిలర్ మక్బూల్ పాష ల విధుల్ని, అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎన్.సి.డి. క్లినిక్, కీమోతెరపి వార్డులను పరిశీలించి అక్కడ వున్న పేషంట్లతో మాట్లాడారు. డా.అనూష తో పేషంట్లకు ఓ.పి.లో అందుతున్న సేవలు, సదుపాయల గురించి చర్చించారు. తెలంగాణ డయాగ్నాస్టిక్ హబ్ ను సందర్శించి శాంపిల్ కలెక్షన్, టెస్టింగ్, ల్యాబ్ రిజల్ట్స్, రికార్డ్స్, రిజిస్టర్స్, రిపోర్ట్స్ పరిశీలించారు. రిజల్ట్స్ ఆలస్యం కాకుండా సమయానికి అందించాలని, సిబ్బంది క్రమశిక్షణతో పాటు సమయపాలన తప్పక పాటించాలని, ఆధార్ బేస్డ్ అటెండెన్స్ అందరూ తప్పక వేయాలని, పరిసరాలను, పేషంట్ల వెయిటింగ్ హాల్ ను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు. వారి వెంట ఎన్.సి.డి. జిల్లా కో ఆర్డినేటర్లు సత్యనారాయణ, పులి మురళి వున్నారు. మొత్తంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు

# పెద్దమ్మగుడిలో వైభవంగా చండీహోమం"

## అమ్మవారికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

పౌర్ణమిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో చండీహోమం" గురువారం దేవస్థాన ఆవరణలో ఉన్న యాగశాలలో నిర్వహించడం జరిగినది. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, వివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ హోమంలో 13 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516 రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీ హోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేసినారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించడమైనది. పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చ శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణా



ధికారి ఎన్.రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సందువట్ల రమ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నామినేషన్ల కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన..అడిషనల్ కలెక్టర్..అసి స్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్..సబ్ కలెక్టర్.



ఏన్కూరు,డిసెంబర్ 04, ప్రభాత వార్త:

మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం. .బుర ద రాఘవపురం గ్రామపంచాయతీ కార్యాలయం..రాజలింగాల గ్రామపంచా యతీ కార్యాలయం..తూతక్కలింగన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం.. రేపల్లెవాడ గ్రామపంచాయతీ కార్యాలయం..గార్లఒడ్డు గ్రామపంచాయతీ కా ర్యాలయం..మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన నామి నేషన్ ల కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ శ్రీజ..అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి.. కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఉన్నతాధికారులు ఆకస్మికం గా సందర్శించారు.ఈ సందర్భముగా సంబంధిత అధికారులను వివరాలను వారు అడిగి తెలుసుకుని..నామినేషన్లను క్షుణంగా పరిశీలించాలని వారు సూచించారు.మండలంలో నామినేషన్ల ప్రక్రియను అక్కడ చేసిన ఏర్పాట్లను ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.నామినేషన్ కేంద్రంలో భద్రత ఏ ర్పాట్లు..దరఖాస్తుల స్వీకరణ..రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వారు ప్రత్యేక దృష్టి సారించారు.నామినేషన్ల దాఖలు ప్రక్రియలో ఉన్న అధికారుల కు..సిబ్బందికి వారు కీలక ఆదేశాలు జారీ చేశారు.నిబంధనలను పారదర్శకం గా..కఠినంగా పాటించాలని వారు స్పష్టం చేశారు.నామినేషన్లను స్వీకరించేట ప్పుడు ఎటువంటి లోపాలకు తావు ఇవ్వకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శ కాలకు అనుగుణంగా వ్యవహరించాలని వారు ఆదేశించారు.దాఖలైన ప్రతి నామినేషన్‌కు సంబంధించిన రికార్డులను సక్రమంగా..భద్రంగా నిర్వహించా లని..తనిఖీలకు ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని వారు సూచించారు.ప్రతి నా మినేషన్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని వారు ఆదేశించారు.నామినేషన్ ప్రక్రి య పారదర్శకంగా సజావుగా సాగేందుకు అధికారులు చురుకుగా వ్యవహ రించాలని వారు సూచించారు.నామినేషన్ల కేంద్రాలన్నీ పరిశీలించిన అనంత రం సిబ్బందికి పలు సూచనలు అందజేశారు.ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈ మేరకు చర్యలు చేపట్టాలని..ఎంపీడీవో భాగ్యశ్రీని ఆదేశించా రు.సర్పంచ్..వార్డు సభ్యుల అభ్యర్థులతో వారు మాట్లాడారు.మీ గ్రామంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? మీరు ఏ పదవికి పోటీ చేస్తున్నారు..అంటూ ఆరా తీశారు.నామి నేషన్ల ప్రతి కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ సి బ్బందికి వారు ఆదేశించారు.ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వర కు నిర్దేశించిన సమయాల్లోనే నామినేషన్లను స్వీకరించాలని..నామినేషన్ వే యడానికి వచ్చిన అభ్యర్థులకు తగిన సహకారం అందించాలని వారు అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యశ్రీ,తహసీల్దార్ సిహె చ్ శేషగిరిరావు,ఎంపీవో జి.వి.ఎస్.నారాయణ,ఎస్ఐ సంధ్య తదితరులు పా ల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సదన్ లాల్



కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారా నే సాధ్యం అని తెలంగాణ రాష్ట్ర అగ్రిక ల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.గురువారం కామేపల్లి మం డలం బాసిత్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ వార్డు సభ్యులు బానోత్ సదన్ లాల్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ కం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షే మ పథకాలను చూసి పలువురు ఆకర్షి తులు అవుతు కాంగ్రెస్ పార్టీలో చేరుతు న్నారని వెల్లడించారు.అందరు కలిసి క ట్టుగా పనిచేసి పంచాయితీ ఎన్నికల్లో మంచి మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాజారి రాము,మాజీ ఎంపీటీ సీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమే ష్ బాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్య క్షులు దొడ్డ వేణు,బానోత్ ఉపేందర్,కీసర నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం శరీరానికే మనసుకు కాదు .....సింగరేణి ఎంఈఓ జయరాజు



కారేపల్లి,నవంబర్ 4: ప్రభాతవార్త

సింగరేణి మండల కేంద్రంలో గల భవిత కేంద్రం నందు సమగ్ర శిక్షా అభియాన్, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్స వ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఈ ముగింపు సభకు మండల విద్యాశాఖ అధికారి డి.జయరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదన్నారు.వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా సమగ్ర శిక్షావారు ఉచిత ఉపకరణాలు,ఉచిత ఆపరేషన్స్,అలోవెన్సెస్ అన్ని ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా ఫీజియోథెరపి సేవలు కూడా ఇవ్వడం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందు ఐఈఆర్పి సేవలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ఎంఈఓ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫిజియోతెరపిస్ట్ రూతమ్మ,ఐ ఈఆర్పి వెంకటలక్ష్మి, కృష్ణయ్య,అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈసారి తప్పుకో... వచ్చేసారి అవకాశం కల్పిస్తాం రెబల్స్ ను బుజ్జగించే పనిలో రాజకీయ పార్టీల నాయకులు చర్చలు ఒకవైపు... రహస్య సమావేశాలు మరోవైపు.. .. కొనసాగుతున్న పరస్పర ప్రయత్నాలు

కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో రాజకీయాలు వేడె క్కాయి.పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో గ్రామాల్లో రాజకీయాలు వేడెక్కాయి.అందులో భాగంగా రెబల్స్ ను బుజ్జగించే పనిలో ప్రధాన పార్టీల నేతలు ఉన్నారు.ఈసారి తప్పుకో.. వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామంటూఖీ ఆయా గ్రామ పంచాయతీల నాయకులు చర్చలు జరుపుతున్నారు.అలాగే రహస్య సమావేశాలు జరుపుతూ పరస్పర ప్రయ త్నాలు కొనసాగిస్తున్నారు.ఈ నెల 14న మండలంలో పంచాయతీ ఎన్నికలు జరగ నున్నాయి.

## సర్పంచి పదవికి బానోత్ సక్రు నామినేషన్



కారేపల్లి,డిసెంబర్ 4: ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా అధికారులు గురువారం నామినేషన్లు స్వీకరించారు.ఈ క్రమంలో సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ సక్రు నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ కేంద్రం వెలుపల ఆయన మాట్లాడుతూ సీతారాంపురం గ్రామపంచాయతీ ఓటర్ల ఆశీర్వాదంతో తిరిగి సర్పంచ్ గా గెలవనున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నామినేషన్ కార్యక్రమంలో సక్రు నాయక్ వెంట నవీన్, యజ్జుదాస్,తోటకూరి రాంబాబు, వాంకుడోత్ బజ్జ,గుండ్ల జగన్నాథం,నాగళ్ళ జగన్, ఉప్పునూరి సురేందర్ రెడ్డి,పరమేశ్వరరెడ్డి,మాజీ సర్పంచ్ ఈసం రాములు, భూషయ్య,పోలురి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రసకందాయంలో పంచాయతీ ఎన్నికల పోరు ఐదు పంచాయతీలలో ఏకగ్రీవానికి తీర్మానాలు! అధికార కాంగ్రెస్ పార్టీలో రెబల్ అభ్యర్థులు సముదాయించే ధోరణిలో ఎమ్మెల్యే!



కారేపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో మూడవ విడతలో జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం తో ముగియనున్న క్రమంలో అనేక పంచాయతీల్లో ఎన్నికల పోరు రసకందాయంలో పడింది. మండలంలో 41 గ్రామపంచాయతీలో 356 వార్డులకు సంబంధించి ఈనెల 17వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మండలంలో ఐదు గ్రామపంచాయతీలలో ఏకగ్రీవంగా సర్పంచులు వార్డు సభ్యులు ఎన్నుకునేందుకు ఆయా పంచాయతీలలో స్థానిక నేతల సమక్షంలో తీర్మానాలు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇదే మార్గంలో మరికొన్ని పంచాయతీలలో ఏకగ్రీవం అయ్యేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన రోజున ఏకగ్రీవంగా ఎన్నుకునే పంచాయతీ సర్పంచుల వివరాల బయటకు వస్తాయి. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై రెండో రోజు నఅయితే ప్రధాన రెవిన్యూ గ్రామపంచాయతీలైన కారేపల్లి భాగ్యనగర్ తండా సీతారాంపురం ఉసిరికాయలపల్లి మాదారం విశ్వనాథపల్లి పంచాయతీల్లో అధికార కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న నేతల మధ్య సమన్వయం కొరవడి కాంగ్రెస్ అభ్యర్థులే ప్రధాన పోటీదారులుగా ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. పలు పంచాయతీలలో రెబల్ కాంగ్రెస్ అభ్యర్థులే నామినేషన్లు దాఖలా చేస్తున్నారు దీంతో టిఆర్ఎస్ పార్టీ ఆయా పంచాయతీల్లో తమ అభ్యర్థులను సునాయాసంగా విజయం సాధించే క్రమంలో ముఖ్య నేతలు సమాయత్తమవుతున్నారు. అయితే దీనిని గమనించిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆయా పంచాయతీలలో ముఖ్య నేతలతో మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ఏకగ్రీవంగా అయ్యేందుకు మంతనాలు జరుపుతున్నారు. అయితే కారేపల్లి గ్రామపంచాయతీ జనరల్ కేటగిరి కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీలోనే ముగ్గురు అభ్యర్థులు సర్పంచ్ పదవికై పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను బుజ్జగించే ప్రయత్నంలో భాగంగా గురువారం కారేపల్లి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులతో ముచ్చటించారు. అయితే ఎన్నో సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతూ పనిచేస్తున్నామని జనరల్ కేటగిరిలోనైనా ఎన్నికల్లో పోటీ చేయకపోతే ఇంకెప్పుడు అవకాశం వస్తుందని పోటీలో ఉన్న అభ్యర్థి ఒకరు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బానోత్ హిరాలాల్.....

కారేపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త



సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ నందు గురువారం నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగాయి ఆయా పార్టీలకు చెందిన నాయకులు డప్పు వాయిద్యాలతో జనసంధోహం తో వచ్చి నామినేషన్లు వేశారు .అలాగే భాగ్యనగర్ తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ హిరాలాల్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో గ్రామాన్ని మండలంలోనే అభివృద్ధికి నిలయంగా మారుస్తానని అలాగే ప్రజా సౌకర్యార్థం మన గ్రామానికి కావలసినటువంటి పనులను తెలుసుకొని వాటిని నెరవేరుస్తానని గ్రామ అభివృద్ధికి నా శక్తి వంచన లేకుండా శ్రమించి ప్రత్యేక నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామస్తులు తనపై నమ్మకంతో శాసనసభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరిక మేరకు నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రశ్రేణి నాయకులు, ముఖ్య కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.